తాగునీటి సమస్యపై వేసవికి ముందే సమాయత్తం

-ఎంపిడిఓ వెంకటయ్యగౌడ్

కొడంగల్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త: రానున్న వేసవికాలంలో మండలంలోని ఏ ఒక్క గ్రామంలోనూ తాగునీటిసమస్య తలెత్తకుండా పటిష్టచర్యలుచేపట్టేలా పంచాయతీ కార్యదర్శులు సమాయత్తం కావాలని మండల అభివృద్ధి అధికారి వెంకటయ్యగౌడ్ పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. మండలకేంద్రంలోని సమావేశమందిరంలో మండలపంచాయతీ అధికారి రవితోకలిసి నిర్వహించినసమావేశంలో పంచాయతీ కార్యదర్శులకు, ఉపాధిహమీసిబ్బందికి ఎంపిడిఓ పలుసూచనలుచేశారు. రానున్నవేసవికాలంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రతిగ్రామపంచాయతీలో విధిగా పంచాయతీకార్యదర్శి తాగునీటి సమస్యపై ప్రత్యేకదృష్టి సారించాలని అందుకుగాను గ్రామపంచాయతీ పరిధిలోని మిషన్ భగీరథద్వారా అలాగే బోరుమోటర్లద్వారా సక్రమంగా తాగునీరు సరఫరాచేయాలని ఆదేశించారు. ఓఆర్ఎస్ ట్యాంకులను ఎప్పటికప్పుడుశుభ్రపరుస్తూ నీరుకలుషితంకాకుండా చూడాలని ఎంపిడిఓ తెలిపారు. కార్యక్రమంలో మండలపరిధిలోని 33గ్రామపంచాయతీల కార్యదర్శులు, ఉపాధిహమీసిబ్బంది పాల్గొన్నారు.

మార్చ్ 1న మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం

-ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొండిగారి మహేందర్ పిలుపు

మొయినాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త: మార్చ్ 1న మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించి, ఎమార్పీఎస్ ఉద్యమంలో వర్గీకరణ కోసం నేలకొరిగిన అమరులను గుర్తుచేసుకొని వారికి నివాళులు అర్పించాల్సినబాధ్యత మాదిగబిడ్డలు తీసుకోవాలని మొయినాబాద్‌మండల ఎమార్పీఎస్ మండల అధ్యక్షులు కొండిగారి మహేందర్‌మాదిగ అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకులు, గ్రామాల్లోని మాదిగలతో కలిసి మాదిగ అమరవీరుల సంస్మరణసభలు జరపాలని ఆయన కోరారు. డా.అంబేద్కర్ పోరాడి సాధించిన రిజర్వేషన్ ఫలాలు కేవలం కొందరికే కాకుండా, అర్హులైన ప్రతి ఒక్క కులానికి దక్కాలని, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందక్రిష్ణమాదిగ ఆధ్వర్యంలో 30ఏళ్లపాటు పోరాడి నేలకొరిగిన మాదిగ అమరవీరులను, వారిత్యాగాలను కీర్తిస్తూ, వారిని స్మరిస్తూ, ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో అమరులత్యాగాలు మరువలేనివని గుర్తుచేసుకోవాలన్నారు. ఏలోపాలు లేని, సమస్యలులేని వర్గీకరణసాధించి అమరులకు నిజమైననివాళులు అర్పించాల్సినబాధ్యత ప్రతి మాదిగ బిడ్డపై ఉందని గుర్తుచేశారు. గ్రామగ్రామాన మాదిగ అమరవీరుల దినోత్సవం నిర్వహించాలన్నారు.

గుండ్లపోచంపల్లిలో ఘనంగా మల్లికార్జునస్వామి జాతర

-ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎంపి ఈటల రాజేందర్



గుండ్లపోచంపల్లిలోని మల్లికార్జునస్వామిని దర్శించుకున్న ఎంపి ఈటల రాజేందర్

మేడ్చల్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:
గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధిలో శ్రీభ్రమరాంబమల్లికార్జునస్వామి జాతర మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరు అయ్యి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవంలో భాగంగా స్వామివారి కళ్యాణం, అగ్నిగుండాలు, ఒగ్గుకథలు నిర్వహించి అభిషేకాలు, పూజలు జరిపారు. సాయంత్రం మహిళలు బోనాలతో ఊరేగింపు నిర్వహించి స్వామివారికి నైవేద్యం సమర్పించారు. ఈకార్యక్రమంలో బిజెపి జిల్లా అధక్షుడు బుద్ధి శ్రీనివాస్, నియోజకవర్గ ఇంచార్జ్ మోహన్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్లు దొడ్ల మల్లికార్జున్ ముదిరాజ్, అమరం సరస్వతి, బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు శ్రీధర్, నాయకులు కృష్ణగౌడ్, వెంకటేష్‌ముదిరాజ్, నాగరాజు, బాలరాజు, నవీన్, రామయాదవ్, నర్సింగ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు వైకుంఠరథాన్ని సద్వినియోగం చేసుకోవాలి

-తెలంగాణ ప్రభుత్వ విప్ డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి

వైకుంఠరథాన్ని ప్రారంభిస్తున్న తెలంగాణ ప్రభుత్వ విప్ డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి

చేవెళ్ల, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:
చేవెళ్ల ప్రజలు వైకుంఠరథాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ ప్రభుత్వ విప్ డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం చేవెళ్లలోని శ్రీలక్ష్మీవెంకటేశ్వరస్వామి దేవాలయంలో శివరాత్రిబ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేకపూజలు చేశారు.అనంతరం చేవెళ్ల జాతరలో చేవెళ్ల మాజీ జడ్పిటిసి మంగళి బాల్‌రాజ్ ఏర్పాటుచేసిన వైకుంఠరథాన్ని ప్రారంభించారు. జాతరకువచ్చిన భక్తులకోసం ఏర్పాటుచేసిన అన్నదానకార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా తెలంగాణప్రభుత్వ విప్ డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ చేవెళ్ల ప్రజల అవసరాలనిమిత్తం చేవెళ్లకుచెందిన మంగళి యాదగిరి వైకుంఠరథాన్ని ఏర్పాటుచేసి మున్సిపల్ కార్యాలయానికి అప్పగించడం అభినందనీయమన్నారు. చేవెళ్లలో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నరని, మానవతాదృక్పథంతో స్వంతనిధులతో వైకుంఠరథాన్ని కొనుగోలుచేసి చేవెళ్ల మున్సిపల్‌కు అప్పగించారన్నారు. ప్రజలు వైకుంఠరథాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, ముడిమ్యాల సహకారసంఘం చైర్మన్ ప్రతాప్ రెడ్డి, చేవెళ్ల సహకారసంఘం చైర్మన్ దేవర వెంకటిరెడ్డి,మార్కెట్‌కమిటీ చైర్మన్ పెంటయ్య, వైస్ చైర్మన్ రాములు, మాజీ జడ్పిటిసిలు మర్పల్లి మాలతీ, బాల్‌రాజ్, మాజీసర్పంచులు జనార్దన్ రెడ్డి, మోహన్‌రెడ్డి, శివారెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు వీరెందర్‌రెడ్డి, నాయకులు మర్పల్లి క్రిష్ణారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, మంగళి యాదగిరి, ఆగిరెడ్డి, ఎర్రమల్లేష్, రమేష్‌రెడ్డి, మాసన్నగారి మానిక్యరెడ్డి, బ్యాగరి నర్సింలు, సినిమా టాకీస్ నారాయణ, అత్తెల్లి రాఘవేందర్‌రెడ్డి, మల్కాపూర్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమపథకాలను అందించాలి

-మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

మహేశ్వరం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:
అర్హత కలిగిన వారందరికి సంక్షేమ పథకాలను అందజేయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి పంచాయతీ కార్యదర్శులను కోరారు. శుక్రవారం మహేశ్వరం మండల పరిషత్ మండల కార్యాలయంలో నిర్వహించిన అధికారుల సమీక్షాసమావేశంలో ఆమె పాల్గొన్నారు. వివిధగ్రామాలలో చేపడుతున్న అభివృద్ధిపనులు, మంచినీటివ్యవస్థ తదితర అంశాలపై అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ... గ్రామంలో మంచినీటి సరఫరాకు ఒకకోటిరూపాయాలు కేటాయించడం జరిగిందన్నారు. వాటిని ఆయాగ్రామాలలో ప్రజలకు ఇబ్బందులులేకుండా నీటి ఎద్దడిని నివారించేందుకు తగుచర్యలను తీసుకోవవాలని ఆమె ఆదేశించారు. గ్రామాలలో పలు అభివృద్ధిపనులకు గ్రామ పంచాయతీ సెక్రటరీలు తమసొంతడబ్బులతోనే అభివృద్ధికార్యక్రమాలకు వాడుతున్నామని పంచాయతీ కార్యదర్శులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా ఆమె పైస్థాయి అధికారులకు తెలిపి కార్యదర్శులకు న్యాయం జరిగేవిధంగా కృషిచేస్తానని తెలిపారు. గ్రామాలకు రావాల్సిన 15వ ఫైనాన్స్‌నిధులు రావడంలేదని పంచాయతీ కార్యదర్శులు తెలిపారు. రైతుభరోసా ఇప్పటివరకు ఎన్ని ఎకరాలు ఉన్న రైతులకు వేశారని, ఇంకా ఎంతమందికి వేయాలో ఆవివరాల డేటాను అందజేయాలని వ్యవసాయశాఖ అదికారులకు ఆదేశించారు. రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరికి సంక్షేమపథకాలను అందేవిధంగా కృషిచేయాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో ఎంపిడివో శైలజారెడ్డి, సహకార బ్యాంక్ చైర్మన్ పాండు యాదవ్, వైస్‌చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, డి.ఈ.అనీల్, విద్యుత్ ఏఈ చక్రపాణి, సిడిపివో శాంతిశ్రీ, మిషన్ భగీరథ డిఈ జగన్మోహన్‌రెడ్డి, ఎంఈవో కస్నానాయక్, ఎవో నాగమణి, విజయ్‌కుమార్, భరద్వాజ్ అధికారులు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్‌లో చికెన్‌మేళా..

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:
బర్డ్‌ఫ్లూ భయం తొలగించేందుకు చికెన్ దుకాణం నిర్వాహకులు ఉచితంగా ప్రజలకు చికెన్, గుడ్లు పంపిణీచేశారు. ఘట్‌కేసర్‌లోని ఏదులాబాద్‌రోడ్డులో రాంరెడ్డి చికెన్‌మార్కెట్‌వద్ద శుక్రవారం సాయంత్రం చికెన్‌మేళా నిర్వహించి చికెన్‌పకోడి, ఉడికినగుడ్లు ఉచితంగా పంపిణీచేయడంతో జనాలు ఎగబడ్డారు. బారులుతీరి చికెన్‌పకోడి ఉడికినగుడ్లను తీసుకున్నారు.
ప్రీమియం చిక్‌ఫీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ తెలంగాణజోన్‌నుంచి రాంరెడ్డి చికెన్‌మార్కెట్ డీలర్లు సయ్యద్‌అబ్బాస్, చైతన్య కుమార్‌రెడ్డి, సునీల్‌కుమార్‌రెడ్డిలు పాల్గొని చికెన్‌పకోడి, ఉడికినగుడ్లను ప్రజలకు పంపిణీచేశారు. దాదాపు 300కిలోల చికెన్‌నువేయించి, రెండువేలకుపైగా కోడిగుడ్లను ఉడకబెట్టి జనాలకు అంద జేశారు. చికెన్‌పై ప్రజలు ఎలాంటి అపోహలకు గురికావద్దని నిర్భయంగా కోడికూర,గుడ్లు తినవ చ్చని వారు తెలిపారు. బర్డ్‌ఫ్లూ వ్యాధిపై భయపడాల్సిన అవసరం ఇక్కడలేదని 70డిగ్రీల కంటే ఎక్కువ ఉష్ణోగ్రతవద్ద ఉడికించిన పదార్థంలో ఎలాంటి వైరస్ ఉన్నా చనిపోతుందని, చికెన్ వంద డిగ్రీలవద్ద ఉడికిస్తామని ఎలాంటిసందేహంలేకుండా తినవచ్చని పేర్కొన్నారు. కాగా ఏదులాబాద్ రోడ్డులో చికెన్, ఎగ్‌మేళాకు ప్రజలు భారీగా వచ్చి తినడం కనిపించింది. ఈకార్యక్రమంలో కంపెనీ జిఎం వెంకటేశ్, ఎజిఎం గణశేఖర్, తెలంగాణ మార్కెటింగ్‌హెడ్ స్వామి, మాజీ ఎంపిటిసి మేకల నర్సింగ్‌రావు, పల్లె విజయ్‌గౌడ్, మహ్మద్ అబ్దుల్‌ఖయ్యూమ్ తదితరులు పాల్గొన్నారు.

మురహరిపల్లిలో ఎంపి ఈటల తనిఖీలు

-విద్యుత్, త్రాగునీరు సమస్యలు పరిష్కరించాలంటూ లబ్దిదారుల ఆందోళన
-15రోజుల్లో సమస్యలు పరిష్కరించాలని అధికారులకు సూచించిన ఎంపి

శామీర్‌పేట, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:
మురహరిపల్లిలోని ప్రభుత్వం నిర్మించి లబ్దిదారులకు కేటాయించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ సందర్శించి పరిశీలించారు. శుక్రవారం శామీర్‌పేట మండలంలోని మురహరిపల్లి గ్రామ సమీపంలో డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లను లబ్దిదారులకు కేటాయించినవాటిని ఆయన సందర్శించి సమస్యలు లబ్దిదారులను అడిగి తెలుసుకున్నారు. నగరంలోని వివిధ నియోజకవర్గాల ప్రజలకు మురహరిపల్లిలో నిర్మించిన డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లను గత ప్రభుత్వం లబ్దిదారులకు కేటాయించినప్పటికీ ఇప్పటికీ సరిగ్గా విద్యుత్ సరఫరా, త్రాగునీటి సరఫరా, డ్రైనేజీల సమస్యలు పరిష్కారం కావటంలేదని లబ్దిదారులు ఎంపి ఈటల రాజేందర్ నివాసంకు ఉదయం చేరుకుని డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లవద్ద సమస్యలు పరిష్కరించాలంటూ ఆందోళన వ్యక్తం చేశారు. దీనికి ఆయనస్పందించి మధ్యాహ్నం తాను డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లవద్దకు వస్తానని సమస్యల పరిష్కారానికి అధికారులతో మాట్లాడుతానని వారికి చెప్పిన విధంగా మురహరిపల్లిలోని డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లను ఆయనసందర్శించారు. లబ్దిదారుల సమస్యలు తెలుసుకుని సంబంధిత అధికారులతో ఫోన్‌లో ఎంపి ఈటల రాజేందర్ మాట్లాడారు. 15రోజుల్లో డబుల్‌బెడ్‌రూమ్‌ల వద్ద లబ్దిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు, కాంట్రాక్టర్లు స్పందించి పరిష్కరించాలని ఆయన స్పష్టంచేశారు. అధికారులు స్పందించి లబ్దిదారుల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే వాటిని పరిష్కరించటానికి తగుచర్యలు తీసుకోవాలని మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ ఆదేశించారు. నగరంలోని వివిధనియోజకవర్గాలప్రజలకు మురహరిపల్లిలో డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లను ప్రభుత్వం కేటాయించినప్పటికీ సమస్యలు పరిష్కరించకపోవటంతో లబ్దిదారులు ఆందోళన వ్యక్తం చేశారు. ఎంపి ఈటల స్పందించి మురహరిపల్లి డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లను సందర్శించి అధికారులతో సమస్యపరిష్కారానికి మాట్లాడటంతో లబ్దిదారులు ఎంపి ఈటలకు దన్యవాదాలు తెలియజేశారు. సమస్యలు చాలాకాలంనుంచి ఉన్నందున త్వరలో సమస్యలు తీరనున్నట్లు లబ్దిదారులకు ఆయన భరోసా కల్పించారు. ఈకార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బిజెపి అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్, శామీర్‌పేట ఉమ్మడిమండల మాజీ ఎంపిపి బి. చంద్రశేఖర్‌యాదవ్, పలువురు నాయకులు, లబ్దిదారులు, తదితరులు పాల్గొన్నారు.



డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లనుసందర్శించిన ఫోన్‌లో అధికారులతో మాట్లాడుతున్న మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్

తెలంగాణలో నైపుణ్యాభివృద్ధికి పెద్దపీట

ఐటి, పరిశ్రమలశాఖ ముఖ్యకార్యదర్శి జయేశ్‌రంజన్

మాట్లాడుతున్న రాష్ట్ర ఐటి,పరిశ్రమలశాఖ ముఖ్యకార్యదర్శి జయేశ్ రంజన్

నందిగామ, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ యువతీయువకులకు స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా ప్రావీణ్యులుగాతీర్చిదిద్ది ఉపాధి అవకాశాలను కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలంగాణ ఐటి,పరిశ్రమలశాఖ ముఖ్య కార్యదర్శి జెఎస్ రంజన్ స్పష్టంచేశారు. శుక్రవారం నందిగామ మండలం కన్హ శాంతివనంలో జరిగిన స్టార్టప్ ఫోరం రిట్రీట్ 2025 సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్ర,సాంకేతిక రంగాలలో అభివృద్ధిచెందుతున్న నేటి ఆధునికసమాజంలో స్కిల్ డెవలప్‌మెంట్ భవిష్యత్‌తరాల యువతీయువకులకు రాజమార్గం అవుతుందని వెల్లడించారు. స్టార్ట్‌అప్ వంటి వ్యవస్థల ద్వారా ఎంతోమందికి ఉద్యోగ అవకాశాలు కలుగుతాయి అన్నారు. స్టార్ట్‌అప్ సంస్థద్వారా ఆర్థికవ్యవస్థపై ప్రభావం పడుతుందని, ఆర్థికంగా లబ్దిపొందడం సునాయసమవుతుందన్నారు. ఇందుకు స్టార్ట్‌అప్ కన్హాశాంతివనం వేదికకావడం వల్ల ఆనంద పడుతున్నానని, భవిష్యత్తులో పెట్టుబడులతో వచ్చే సంస్థలకు ప్రభుత్వపరంగా వెసులుబాటు కల్పించడమే కాకుండా, సహాయసహకారాలు ఉంటాయని పేర్కొన్నారు. ఐల్యాబ్స్ చైర్మన్ శ్రీనివాసరాజు మాట్లాడుతూ తెలంగాణలో ఆరోగ్యానికి, మానసికప్రశాంతతకు, కన్హా శాంతివనం తలమానికమన్నారు. స్టార్ట్‌అప్ ద్వారా మనదేశ ప్రజలకు ఉద్యోగ ఆర్థిక స్వాలంబన దిశగా అభివృద్ధిచెందడానికి ఆస్కారం ఉంటుందని వివరించారు. ఈకార్యక్రమంలో ఐల్యాబ్ డైరెక్టర్ వైష్ణవి, రెడ్‌బస్ ఫౌండర్ ఫణీంద్ర సామ, ఇంకా టాక్స్ ఫౌండర్ లక్ష్మీ ప్రచారి, అంకార్ వెంచర్స్ ఆర్తిగుప్తా, దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన పారిశ్రామికవేత్తలు తదితరులు ఉన్నారు.

శ్రీవీరభద్రేశ్వరస్వామి రథోత్సవం

పూడూరు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:
పూడూరు మండలపరిధిలోని కంకల్‌గ్రామంలో వెలసిన శ్రీ వీరభద్రేశ్వరస్వామి రథోత్సవకార్యక్రమం శుక్రవారం వైభవంగా జరిగింది. ఉదయం 5గంటలకు ప్రారంభమైన ఈరథోత్సవం మధ్యాహ్నం ఒంటిగంటకు ముగిసింది. స్వామివారి రథాన్ని లాగేందుకు భక్తులు భారీఎత్తునపాల్గొని పోటీ పడ్డారు. వీరబద్రేశ్వర ఆలయంనుండి ప్రారంభమైన రథోత్సవం స్థానిక పంచాయతీ కార్యాలయం, అంగడిబజార్, బస్టాండ్‌మీదుగా గ్రామంలోని వీధులన్ని కలియతిరుగుతూ బాజాభజంత్రీలు, డప్పుచప్పుళ్లు, భజన, సాంస్కృతిక కార్యక్రమాల మధ్య ఊరు చివరలోఉన్న మల్లన్నగుడివద్దకువెళ్లి తిరిగివచ్చింది. స్వామి వారికి భక్తులు స్వాగతం పలికారు. పరిగి ఎమ్మెల్యే, జిల్లా డిసిసి అధ్యక్షుడు టి.రామ్మోహన్‌రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ సతీష్‌రెడ్డి, జిల్లానాయకులు రఘునాథ్‌రెడ్డి, పెంటయ్య, శ్రీనివాస్‌రెడ్డి, ఎస్.శ్రీనివాస్, సురేందర్, వీరేష్, నర్సింహ్మ రెడ్డిలతో కలిసి స్వామివారినిదర్శించుని రథోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి, పూడూరు మండలపరిషత్తు మాజీ అధ్యక్షుడు పూడుగుర్తి మల్లేశం, మండలపరిషత్తు మాజీ కో-ఆప్షన్‌సభ్యులు అన్వర్, నాయకులు ఎన్.నర్సింలు, బాలయ్య, వినోద్‌రెడ్డి, రాయిస్ ఖాన్, బి.నర్సింలు, వీరన్న అమీర్‌అలీతో కలిసి ఆలయంలో ప్రత్యేకపూజలు చేసిన అనంతరం స్వామివారిరథాన్నిలాగారు. పెద్దఉమ్మెంతాల శ్రీతిరుమలనాథస్వామి దేవస్థానం పీఠాధిపతి వెంకటదాసులవారు రథంముందు స్వాగతం పలికారు. ఆలయంలో కంకల్, పూడుగుర్తి, కడ్మూరు, పెద్దఉమ్మెంతాల్, సిరిగాయపల్లి, చింతల్‌పల్లి, మంచన్‌పల్లి తదితర గ్రామాల భజన బృందాలుపాల్గొని శ్రీరాకంచెర్ల వెంకటదాసులవారి సంకీర్తనలు ఆలపించారు. కార్యక్రమంలోపాల్గొన్న భక్తులకు ఆలయకమిటీ అద్వర్యంలో అన్నదానకార్యక్రమాలు చేపట్టగా, పూజారి కుమారస్వామి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. జిల్లా బిజెపి అధికారప్రతినిధి రవీందర్ చలివేంద్రాన్ని ప్రారంభించారు. శనివారం స్వామివారి కళ్యాణోత్సవ కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.



పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ సతీష్‌రెడ్డి

గ్యాస్ సిలిండర్ పేలిన ఘటనపై సమగ్రవిచారణ జరపాలి

గ్యాస్ రీఫిల్లింగ్ చేస్తుండటంతో ప్రమాదం ఫౌరసరఫరాల అధికారికి వినతిపత్రం అందించిన కుకింగ్‌గ్యాస్ డెలివరీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఎన్.శ్రీనివాస్‌గౌడ్, నాయకులు



మేడ్చల్‌జిల్లా కలెక్టరేట్‌లో డిసిఎస్ఓకు పోతాయిపల్లిలో గ్యాస్‌సిలిండర్ పేలినసంఘటనపై సమగ్రవిచారణ జరపాలని తెలంగాణ కుకింగ్ గ్యాస్ డెలివరీ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు ఎన్.శ్రీనివాస్‌గౌడ్ వినతిపత్రం అందజేత

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:
మేడ్చల్ జిల్లా పరిధిలోని పోతాయిపల్లిలో ఇటీవల జరిగిన వంట గ్యాస్ సిలిండర్ అక్రమంగా రీఫిల్లింగ్ చేస్తుండగా పేలిన సంఘటనపై సమగ్ర విచారణ జరపాలని మేడ్చల్ జిల్లా డిసిఎస్ఓను తెలంగాణ కుకింగ్‌గ్యాస్ డెలివరీ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు ఎన్.శ్రీనివాస్‌గౌడ్, పలువురు నాయకులు జిల్లా ఫౌరసరఫరాల అధికారిని కలిసి డిమాండ్ చేశారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని డిసిఎస్ఓ కార్యాలయంలో ఆమెనుకలిసి వారు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ కుకింగ్‌గ్యాస్ డెలివరీ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు ఎన్.శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ పోతాయిపల్లిలో జరిగిన గ్యాస్ పేలిన సంఘటనపై సమగ్ర విచారణ జరపాలన్నారు. మారుతి భారత్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ సంస్థలో పనిచేస్తున్న కార్మికులు అక్రమంగా గ్యాస్ రీఫిల్లింగ్ చేస్తుండగా సిలిండర్ పేలి గాయాలు అయినట్లు తెలిపారు. కార్మికులు ఇతర రాష్ట్రానికి చెందిన వారు అని ఈదుర్ఘటనపై పూర్తివిచారణ చేపట్టాలని కారకులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. భారత్ గ్యాస్ ఎల్‌పిజి ఏజెన్సీ గోదాం ఉందని, గోదాం యాజమాన్యం ఒరిస్సా నుంచి కార్మికులను తెచ్చి పోతాయిపల్లిలో అక్రమంగా రీఫిల్లింగ్ చేస్తుండగా రీఫిల్లింగ్ కేంద్రంలో గత సోమవారం సిలిండర్ పేలి కార్మికులకు గాయాలు అయినట్లు ఆయన తెలిపారు. అయితే డొమెస్టిక్ సిలిండర్ నుంచి కమర్షియల్ సిలిండర్‌లోకి రీఫిల్లింగ్ చేస్తున్నారని స్థానికులు కూడా ఫిర్యాదులు చేశారని అన్నారు. పోతాయిపల్లి గ్రామాన్ని సందర్శించినట్లు గాయాలకు గురైన కార్మికులు లేరని ఈవిషయంపై సమగ్ర విచారణ జరపాలని డిసిఎస్ఓను కలిసి కోరినట్లు అధ్యక్షులు ఎన్.శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. ఈకార్యక్రమంలో ఆయనతోపాటు సలహాదారులు చామకూర రాజు.కెవి.గౌడ్, ఉపాధ్యక్షులు ఎండి యూసుఫ్, కోశాధికారి ఆశికుమార్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆటో బోల్తా

-15మంది సత్యసాయి పాఠశాల విద్యార్థులకు గాయాలు
-విద్యార్థులను పరామర్శించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:
షాద్‌నగర్‌పట్టణంలోని సత్యసాయి ప్రైవేటుపాఠశాల విద్యార్థులు ప్రయాణిస్తున్న ఆటో బోల్తాపడింది. నందిగామమండలంలోని వీర్లపల్లి, చెర్లఅంతిరెడ్డిగూడ, అప్పారెడ్డిగూడగ్రామాలకు చెందిన సుమారు 15మంది విద్యార్థులు ఉదయం పాఠశాలకు వెళ్లడానికి ఆటోను ఆశ్రయించారు. రెడ్‌రోజ్ ఫంక్షన్‌హాల్ సమీపంలో విద్యార్థులతో వస్తున్న ఆటోకు ఎదురుగా ఓబైక్‌పై వస్తున్న వ్యక్తి రాంగ్‌రూట్లో ఆకస్మికంగారావడంతో ఆటో బోల్తాపడినట్లు గ్రామస్థులు తెలిపారు. ఆటోడ్రైవర్ పిచ్చకుంట్ల పాండు ఈప్రమాదంలో తీవ్రంగాగాయపడ్డాడు. మరికొంతమంది విద్యార్థులకు తీవ్రగాయాలయ్యాయి. హుటాహుటిన విద్యార్థులను షాద్‌నగర్ కమ్యూనిటీ ఆసుపత్రికి తరలించారు. ఈవిషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హుటాహుటిన ఆసుపత్రికి చేరుకొని విద్యార్థులను పరామర్శించారు. వైద్యులతోమాట్లాడి మెరుగైనచికిత్స అందించాలని వైద్యులను ఆదేశించారు. ప్రస్తుతం విద్యార్థుల ఆరోగ్యపరిస్థితి బాగానే ఉందని అప్పారెడ్డిగూడగ్రామ మాజీ ఉపసర్పంచ్ సీతారాం మీడియాకు తెలిపారు. ఎమ్మెల్యేవెంట ఉమ్మడిమండలాల మాజీ ఎంపిపి శివశంకర్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

లారీ ఢీకొని తండ్రీకొడుకుల దుర్మరణం .!

-దిగ్భ్రాంతి వ్యక్తంచేసిన ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

తాండూరు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:
అతివేగంగా వచ్చిన లారీ ఢీకొని తండ్రీకొడుకులు దుర్మరణం చెందారు. ఈ సంఘటన తాండూరుమండలం చెంగోల్‌గ్రామంలోని బైపాస్‌రోడ్డు సమీపంలో చోటుచేసుకుంది. ఇందుకుసంబంధించి స్థానికులు,పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చెంగోల్‌గ్రామానికి చెందిన ఈడిగి గోపయ్యగౌడ్ (70), నర్సింలు గౌడ్(38) తండ్రీకొడుకులు. గోపయ్యకు ఆరోగ్యం సరిగ్గాలేకపోవడంతో శుక్రవారం కొడుకు నర్సింలుస్కూటీపై కలిసి తాండూరులోని ఓప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్సచేయించుకొని అదేస్కూటీపై స్వగ్రామంచెంగోల్‌కు బయలుదేరారు. గౌతాపూర్ దాటినతరువాత సమీపంలో ఉన్న బైపాస్‌రోడ్డు నుంచి చెంగోల్‌వెళ్తున్న క్రమంలో వేగంగావచ్చిన లారీ స్కూటీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నర్సింలుగౌడ్ అక్కడికక్కడే మృతిచెందగా.. తండ్రి గోపయ్యకు కాళ్లువిరిగి తీవ్రంగాగాయపడ్డాడు. విషయం తెలుసుకున్న పోలీసులు, కుటుంబ సభ్యులు సంఘటన స్థలానికి చేరుకొని తీవ్రంగా గాయపడిన గోపయ్యను తాండూరులోని జిల్లా ఆసుపత్రికితరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యులు హైదరాబాద్ తరలించాల



ట్రాఫిక్ ఎసిపి శంకరరాజును సత్కరిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ట్రాఫిక్ ఎసిపిని సత్కరించిన కాంగ్రెస్ నేతలు

బేగంపేట ఫిబ్రవరి 28, ప్రభాతవార్త : బేగంపేట అల్లంతోటబాయి ప్రధాన రహదారిలో కొన్ని దశాబ్దాల నుంచి రోడ్డు మధ్యలో ట్రాఫిక్‌కు అంతరాయంగా ఉన్న భారీ వృక్షాన్ని నార్త్‌జోన్ ట్రాఫిక్ ఏసీపీ జి.శంకరరాజు ఇటీవల తొలగించి సమీపంలోని హైదరాబాద్ పబ్లిక్ స్కూలులో నాటి ఆ వృక్షానికి జీవం పోశారు. ఈ సందర్భంగా అల్లంతోట బాయిలో ట్రాఫిక్ ఇబ్బందులు తొలగిపోయాయని, చెట్టును తొలగించిన ట్రాఫిక్ ఏసీపీని కాంగ్రెస్ నాయకులు గౌరపల్లి రమేష్ ఆధ్వర్యంలో పలువురు నేతలు శుక్రవారం శంకరరాజును ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కె.పద్మారెడ్డి, ఎం. సాంబయ్య, ఎస్,మహేష్, ఎం.శాంతి, బి.పెద్దబాబు, జి.బిట్లు, ఎం.చిన్నా, రాజయ్య, బాలరాజు, సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

బేగంపేట ఇన్‌స్పెక్టర్‌గా ప్రసాదరావు

బేగంపేట ఫిబ్రవరి 28,ప్రభాతవార్త : బేగంపేట పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా బి.ప్రసాదరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు విధులు నిర్వర్తించిన చిర్ర రామయ్యను రాష్ట్ర సచివాలయం సెక్యూరిటీ వింగ్‌కు బదిలీ చేస్తూ నగర పోలీసు కమిషనర్ సి.వి.ఆనంద్ ఉత్వర్వులు జారీ చేసారు. ఆయన స్థానంలో 2007 బ్యాచ్‌కు చెందిన బి.ప్రసాదరావును స్పెషల్ బ్రాంచ్ నుంచి బేగంపేటకు బదిలీ చేసారు. ప్రసాదరావు నగరంలోని అబిడ్స్, బంజారాహిల్స్ ట్రాఫిక్ విభాగాల్లో పనిచేసారు.

శాంతి భద్రతలకు తొలి ప్రాధాన్యం : ఇన్‌స్పెక్టర్

బేగంపేట ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన బి.ప్రసాదరావు మాట్లాడుతూ శాంతి భద్రతలకు తొలి ప్రాధాన్యం ఇస్తామన్నారు. అలాగే కళాశాలలు, పాఠశాలల వద్ద ఈవ్ టీజింగ్ నిర్మూలనకు ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేస్తామని చెప్పారు. గంజాయి, డ్రగ్స్‌పై నిరంతరం నిఘా కొనసాగుతుందని తెలిపారు. అల్లర్లకు పాల్పడే వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేస్తామని ప్రసాదరావు హెచ్చరించారు. కేసుల తక్షణ పరిష్కారానికి ఇరువర్గాలతో చర్చించి శాంతి యుతంగా పరిష్కరించుకునేందుకు కృషి చేస్తానన్నారు. మద్యం దుకాణాలు, హోటల్స్ సమయ పాలన ఖచ్చితంగా పాటించాలని ఆయన సూచించారు. రౌడీ షీటర్లపై నిఘా ఉంటుందని,ఎక్కడైనా శాంతి భద్రతలకు విఘాతం కల్గించేందుకు ప్రయత్నిస్తే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు.

2న మహిళా శక్తి మహాకుంభ్, మహిళా దినోత్సవ వేడకలు

బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న జస్మత్‌పటేల్

సైఫాబాద్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మార్చి 2వ తేదీన సికింద్రాబాద్‌లోని గుజరాతీ పాఠశాలలో మహిళా శక్తి మహాకుంభ్, అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నామని ఆ సంస్థ చైర్మన్ జస్మత్‌పటేల్ తెలిపారు. మహిళా దినోత్సవం సందర్భంగా గో సేవ, సనాతన సేవ, ఆరోగ్య సేవ, తదితర రంగాలలో సేవలు అందిస్తున్న వారికి గోరత్న, మహిళారత్న, వైద్యరత్న, సమాజ రత్న పేరిట అవార్డులను ప్రదానం చేస్తున్నామని చెప్పారు. శుక్రవారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన బ్రోచర్ ఆవిష్కరించి మాట్లాడారు. ఈ సందర్భంగా మహిళలు తమ,తమ ఉత్పత్తులతో స్టాల్స్ ఏర్పాటు చేసుకోవడానికి ఉచితంగా స్థలాలు ఏర్పాటుచేస్తున్నామని, ఇందులో పాల్గొనే మహిళలకు లక్కి డ్రా ద్వారా 100 వెండి నాణేలు బహూకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, ఎంపి డా. కె.లక్ష్మణ్, ఎమ్మెల్యే జి.వివేక్, సినీ నటుడు సుమన్, మిస్ ఇండియా-24 సుధాజైన్ తదితరులు పాల్గొంటారని ఆయన వివరించారు. ఈ సమావేశంలో ఆర్.కె.జైన్, రిదేష్ జాగిర్ధార్, జైన్‌రత్న మీనా పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలు చేపడితే ఉపేక్షించేదు లేదు

మహేంద్రహిల్స్‌లో అక్రమ కట్టడాలను తొలగిస్తున్న ఇంజనీర్లు

కంటోన్మెంట్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు చేపడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని కంటోన్మెంట్ బోర్డు చీఫ్ ఇంజనీర్ సిహెచ్.ఉమాశంకర్ హెచ్చరించారు.బోర్డు సిఈఓ మధుకర్ నాయక్ ఆదేశాల మేరకు శుక్రవారం మహేంద్రహిల్స్‌లోని త్రిమూర్తి కాలనీ రోడ్డు నెం -9 ఫ్లాట్ నెం -94, బాలంరాయి సొసైటీలో నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. బాలంరాయి సొసైటీ ఫ్లాట్ నెం -54కు సెల్లార్ గ్రౌండ్‌కు అనుమతి తీసుకొని నిబంధనలకు విరుద్ధంగా వేసిన 2 ఫ్లోర్లను సీజ్ చేసినట్లు ఇంజనీర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోర్డు ఇంజనీర్లు దినేశ్, తరుణ్ రెడ్డి, జిష్ణు,విష్ణుసాగర్,రాజేందర్‌లు పాల్గొన్నారు.

కస్తూర్బాగాంధీ కళాశాలలో ఘనంగా నవరంగ్ వేడుకలు

అడ్డగుట్ట, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: సికింద్రాబాద్ వెస్ట్ మారేడ్‌పల్లిలోని కస్తూర్బాగాంధీ మహిళా డిగ్రి,పిజీ కళాశాలలో శుక్రవారం నవరంగ్ వార్షిక ఉత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలను కళాశాల చైర్మన్ నరోత్తమ్‌రెడ్డి, కార్యదర్శి ఫహిముద్దీన్, కోశాధికారి సురేశ్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.రాజశ్రీలు పాల్గొన్నారు. నగరంలోని వివిధ డిగ్రీ కళాశాల విద్యార్థులు నవరంగ్ పాల్గొని పలువురిని అలరించే విధంగా, సాంస్కృతిక, నృత్య,సంగీత పోటీలు నిర్వహించారు. వివిధ రంగాలో ప్రతిభకనబర్చిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.

శాస్త్రినగర్‌లో రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్

కంటోన్మెంట్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: అడ్డగుట్ట డివిజన్‌లోని శాస్త్రి నగర్ ప్రధాన రోడ్డు మార్గంలో ఏర్పాటు చేస్తున్న సీసీ రోడ్డు నిర్మాణం పనులను శుక్రవారం డివిజన్ కార్పొరేటర్ లింగాని ప్రసన్న శ్రీనివాస్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు లింగాని శ్రీనివాస్, ఎండి.ఇస్మయిల్, రామప్ప, రాజు,మల్లేశ్, శ్రీశైలం, బిక్షపతి, కుమార్‌లు పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ ప్రసన్న శ్రీనివాస్

అమరవీరుల త్యాగాల ఫలితమే వర్గీకరణ

వంగపల్లి శ్రీనివాస్

మాట్లాడుతున్న ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్

సైఫాబాద్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ పోరాటాన్ని 30 ఏళ్లపాటు సజీవంగా నిలిపింది త్యాగాలు చేసిన కార్యకర్తలేనని, వారి త్యాగాల పునాదుల మీద ఎంఆర్‌పిఎస్ జాతీయ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ భోగాలు అనుభవిస్తున్నారని ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ ఆరోపించారు. వర్గీకరణ ఫలితం అందుకునేవరకు చేరుకున్నామంటే ఆది అమరవీరుల ఫలితమేనని, అందుకే ఈ వర్గీకరణ విజయాన్ని అంకితం చేయాలని తాము నిర్ణయించామన్నారు. శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 30 ఏళ్ల వర్గీకరణ ఉద్యమంలో ఏనాడు కృష్ణ మాదిగ అమరవీరుల కుటుంబాలను పరామర్శించిన పాపాన పోలేదని, అగ్రకుల నేతల ఇండ్లలో పెళ్లిళ్లకు, చావులకు పోయే సమయం ఉంది కాని, తన వెంట పనిచేసిన కార్యకర్తల ఇండ్లకు పోయే సమయం ఆయనకు దొరకలేదని విమర్శించారు. తొలుత తాము ఈ విజయాన్ని అమరవీరులకు అంకితం చేశామని, అమరుల కుటుంబాలను అదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడంతో ఒక్కొక్క కుటుంబానికి ఐదు లక్షల రూపాయలు చెక్కులను అందించిందని వంగపల్లి గుర్తు చేశారు. మార్చి 1వ తేదీ శనివారం అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని అన్ని జిల్లాల్లో నివాళులర్పిస్తున్నామని, మార్చి 19న రాజకీయాలకు అతీతంగా 'మాదిగ అమరవీరుల సంస్మరణ సభ' నిర్వహిస్తున్నామని,సభకు అన్ని రాజకీయ పార్టీ నేతలను ఆహ్వానిస్తున్నామని తెలిపారు. సమావేశంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు రమేష్, చాప కృష్ణ, యాదగిరి, కొల్లూరి వెంకటేష్, శాంతికిరణ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్

హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన ఉండాలి : కార్పొరేటర్

హైదరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త: హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్ సూచించారు. శుక్రవారం ఎస్సీ ఎస్టీ పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా గోల్నాక డివిజన్ కృష్ణనగర్ కమ్యూనిటీహాల్‌లో నిర్వహించిన అవగాహనా కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ పౌరహక్కుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో హిమాయత్‌నగర్ తహసీల్దార్ సంధ్యారాణి, ఎస్ఐ నరేష్, ప్రజలు పాల్గొన్నారు.

నేడు 'సనాతన ధర్మము' గ్రంథావిష్కరణ

చిక్కడపల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: యువకళావాహిని ఆధ్వర్యంలో రాచకొండ మల్లికార్జునరావు రచించిన 'సనాతన ధర్మము' గ్రంథావిష్కరణ కార్యక్రమం శనివారం డాక్టర్ కె.వి.రమణాచారి క్యాంప్ కార్యాలయంలో నిర్వహించబోతున్నట్లు నిర్వాహక సంస్థ అధ్యక్షుడు 'కళావాచస్పతి' లంక లక్ష్మీనారాయణ వివరించారు. డాక్టర్ అక్కినేని నాటక కళాపరిషత్ అధ్యక్షుడు, 'సాంస్కృతికబంధు' సారిపల్లి కొండలరావు అధ్యక్షతన జరిగే కార్యక్రమానికి ప్రభుత్వ పూర్వసలహాదారు, విశ్రాంత ఐఏఎస్ అధికారి డాక్టర్ కె.వి.రమణాచారి హాజరై గ్రంథాన్ని ఆవిష్కరిస్తారని, కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఓలేటి ప్వాతీశం, విశ్రాంత ఉపధ్యాయిని శ్రీధర ప్రభావతి, సినీ రచయిత డాక్టర్ పి.రాజేంద్రకుమార్, జివిఆర్ కల్చరల్ ఫౌండేసన్ చైర్మన్ గుదిబండి వెంకటరెడ్డి పాల్గొంటారని, కార్యక్రమాన్ని పురస్కరించుకుని సుప్రియా చక్రవర్తి శిష్యబృందం నిర్వహణలో 'సంగీత కార్యక్రమం' ఉంటుందన్నారు.

4న ప్రసిద్ధ దర్శకుడు వంశీ సినీ జీవిత స్వర్ణోత్సవం

చిక్కడపల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: పలు హిట్ సినిమాలు సితార, అన్వేషణ,లేడీస్ టైలర్,ఆలాపన, వంటి చిత్రాలకు దర్శకత్వం వహించిన వంశీ సినీ జీవిత స్వర్ణోత్సవ వేడుక మార్చి నెల 4 వ తేదీన రవీంద్ర భారతి ప్రధాన వేదిక పై వంశీ ఇంటర్నేషనల్ (ఇండియా) గాయని శారద (అమెరికా) సంయుక్తంగా నిర్వహిస్తున్నట్లు కళాబ్రహ్మ డాక్టర్ వంశీ రామరాజు, ప్రముఖ గాయనీ శారద అకునూరి పత్రికా విలేకరులకు తెలిపారు. సినీ దర్శకుడు రేలంగి నరసింహారావు అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ నటుడు రాజేంద్ర ప్రసాద్ పాల్గొని వంశీని సత్కరిస్తారని, అతిథులుగా రచయిత వేమూరి సత్యనారాయణ, సినీ ఆటోగ్రాఫర్‌లు ఏం వి రఘు, హరి అనుమోలు, నిర్మాత ఏడిద రాజా పాల్గొంటారు. సభా కార్యక్రమానికి తొలుత శారద నిర్వహణ లో వంశీ సినిమాల లోని సినీ గీతాల విభావరి వుంటుందని వారు చెప్పారు.

తెలుగు వర్సిటీ గ్రంథ పాలకులు పదవీ విరమణ

నిజాంపేట్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త : నాలుగు దశాబ్దాలుగా తెలుగు విశ్వవిద్యాలయంలో పనిచేస్తూ ప్రస్తుతం వర్సిటీ కేంద్ర గ్రంథాలయానికి ఇన్‌చార్జి లైబ్రేరియన్‌గా పనిచేస్తున్న బి.వెంకట రమణారెడ్డి శుక్రవారం పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా వారికి రావలసిన ఆర్థిక లాభాలను వర్సిటీ ఉపాధ్యక్షులు ఆచార్య వెలదండ నిత్యానందరావు అందజేసి విశ్వవిద్యాలయం పక్షాన శాలువా, మెమెంటోలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు మాట్లాడుతూ వెంకటరమణరెడ్డి విశ్వవిద్యాలయానికి అందించిన దీర్ఘకాల సేవలను వర్సిటీ గుర్తించుకుంటుందని అన్నారు. ఉద్యోగి పదవి విరమణ అనేది కేవలం ఉద్యోగ జీవితానికి ముగింపు మాత్రమే కాదు, కొత్త జీవనధ్యాయానికి ఆరంభం అని అన్నారు. ఇప్పటివరకు సంస్థకు సమయం కేటాయించిన రమణారెడ్డికి తమ వ్యక్తిగత అభిరుచులకు, కుటుంబానికి మరింత సమయం కేటాయించుకునే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంతరావు, ఆర్థికాధికారి వెంకటేశ్వర్ రావు, రింగు రామ్మూర్తి, ఉద్యోగ సంఘ నాయకులు, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

వెంకటరమణారెడ్డిని సన్మానిస్తున్న నిత్యానంద రావు

అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి: ఎమ్మెల్యే

హైదరాబాద్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త : అంబర్‌పేట నియోజకవర్గం శాసనసభ సభ్యుడు కాలేరు వెంకటేశ్ శుక్రవారం పరిసరాల పరిశుభ్రత తీరుపై సంబంధిత అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి చర్చించాడు. నియోజకవర్గంలోని అంబర్‌పేట, నల్లకుంట, బాగ్ అంబర్‌పేట, గోల్నాక, కాచిగూడ డివిజన్ల పరిధిలోని ప్రాంతాలలో దోమలబెడద ఎక్కువగా ఉందని, పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకటేష్ పేర్కొన్నారు. పరిసరాలు బాగున్నప్పుడే ప్రజల ఆరోగ్యాంగా ఉంటారని, ఆదిశగా అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిహెచ్ఎంసి ఎండమాలజీ సిబ్బంది బస్తీలలో తిరిగి స్ప్రే చేయాలని ప్రజల్లో అవగాహన తీసుకురావాలని పరిసరాల ప్రాంతాలలో నీళ్లు నిలవకుండా వారికి అవగాహన కలిగిస్తూ ఎక్కడ నీళ్ళు నిల్వకుండా ప్రత్యేక ఏర్పాట్లతో ముందుకు సాగాలని వారికి సూచించాడు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

నిజాంపేట్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త : 33/11 కేవీ అమీన్‌పూర్ సబ్‌స్టేషన్ పరిధిలోని పలుఫీడర్‌లలో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ ఓ ప్రకటనలో తెలిపారు.

11కెవి ఆర్.ఆర్.హోమ్స్ ఫీడర్‌లో...

నేడు(శనివారం) ఉదయం 10.30నుండి 11 గంటల వరకు 11కేవీ ఆర్ఆర్ హోమ్స్ ఫీడర్‌లోని కేజిఆర్, సాయివిల్లాస్, గ్రీన్ విల్లాస్, ఆర్ఆర్ హోమ్స్, ఎస్ఎస్ హోమ్స్, భరత్‌నగర్ కాలనీలలో విద్యుత్ ఉండదు.

11కెవి అమీన్‌పూర్ ఫీడర్‌లో..

నేడు ఉదయం 10:30 గంటల నుండి 1:30 గంటల వరకు అమీన్‌పూర్ విలేజ్, సురక్ష అభిటేట్, ఎన్టీఆర్ కాలనీ, సాయిరాం నగర్ ఫేస్ 1, ఫేస్2, పిఎన్ఆర్ కాలనీ, సాయి అంబికా ఫేస్1, ఫేస్ 2, 2బిహెచ్‌కె, టైలర్ కాలనీలలో విద్యుత్ ఉండదు.

11కెవి బంధంకొమ్మ ఫీడర్‌లో..

నేడు ఉదయం 11:30 గంటల నుండి 2:30 గంటల వరకు 11కేవీ బంధంకొమ్మ ఫీడర్‌లో బంధం కొమ్మ విలేజ్, శ్రీదాం, గ్రీన్ విల్లాస్, సబ్ స్టేషన్ బ్యాక్ సైడ్, కృష్ణ బృందావని టీచర్స్ కాలనీ, మైత్రి వ్యాలీ, శుభం ఇన్ఫ్రా, మారుతి హిల్స్, హిల్ టాప్ హిల్స్‌లో విద్యుత్ ఉండదు.

11కెవి ఓడిఎఫ్ ఫీడర్‌లో..

నేడు ఉదయం 2:30 గంటల నుండి 4:30 గంటల వరకు 11కేవీ ఓడిఎఫ్ ఫీడర్‌లో ఓడిఎఫ్ కాలనీ ఫేస్1, ఫేస్ 2, పెట్రోల్ బంక్ వెనుక, కేజిఆర్ చౌరస్తా, అవంతిక బ్యాక్ సైడ్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని వినియోగదారులు సహకరించాలని ఏఈ కోరారు.

ఘనంగా జాతీయ విజ్ఞానశాస్త్ర దినోత్సవం

నిజాంపేట్, ఫిబ్రవరి 28,ప్రభాతవార్త: ప్రగతినగర్‌లోని విఎన్ఆర్ విజ్ఞానజ్యోతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో శుక్రవారం జాతీయ విజ్ఞానశాస్త్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కళాశాలలోని భౌతిక, రసాయన శాస్త్ర విభాగాలు ఐఈఈఈ విద్యార్థి శాఖ, నానోటెక్నాలజీ కౌన్సిల్ హైదరాబాద్ సెక్షన్ ఛాప్టర్లతో కలిసి సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో సిఎస్ఐఆర్ఐఐసిటి సంస్థలో ప్రధాన శాస్త్రవేత్త డా.ఎస్. శ్రీధర్ పాల్గొని వికసిత్ భారత్ లక్ష్యసాధన కోసం శాస్త్రనవకల్పన రంగాల్లో భారత యువతను అంతర్జాతీయ నాయకత్వానికి సన్నద్ధులను చేయటమన్న అంశంపై ప్రసంగించారు. ప్రధానోపాధ్యాయుడు ఆచార్య డా. సిడి నాయుడు మాట్లాడుతూ డా. శ్రీధర్ వంటి శాస్త్రవేత్తల రాకతో విద్యార్థులు, అధ్యాపకులు పరిశోధన వైపు శాస్త్రసాంకేతిక రంగాల వైపు దృష్టి సాధించగలరని ఆశాభావాన్ని వ్యక్తంచేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల సంచాలకులు ఆచార్య డా.బి. చెన్నకేశవరావు, భౌతికశాస్త్ర విభాగాధిపతి డా. బి. అశోక్, రసాయనశాస్త్ర విభాగానికి నేతృత్వం వహిస్తున్న ఆచార్య డా. సి. జ్యోత్స్న, ఇస్రో విశ్రాంత శాస్త్రవేత్త ఎమ్. సత్యనారాయణ తదితరులు ప్రసంగించారు. సి.వి. రామన్ 1928లో ఇదే తేదీన కనుగొన్న రామన్ ఎఫెక్ట్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న నేషనల్ సైన్స్ డే సందర్భంగా కళాశాలలో క్విజ్, పోస్టర్ ప్రదర్శన, పరిశోధన పత్ర సమర్పణ, సాంకేతిక నమూనాల ప్రదర్శన వంటి విభాగాల్లో నిర్వహించిన పోటీల విజేతలకు ఈ సందర్భంగా బహుమతులను అందజేసారు.

విద్యార్థుల మేదస్సు పెంపొందడానికి సదస్సులు దోహదం

కంటోన్మెంట్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: ఆధునిక విద్యారంగంలో బోధన పద్ధతులు, సాంకేతిక జోక్యం ద్వారా గుర్తింపబడ్డాయని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ఎస్.కె.మహ్మద్ తెలిపారు. శుక్రవారం సికింద్రాబాద్ వెస్ట్ మారేడ్‌పల్లిలోని విజ్ఞాన జ్యోతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బాషా బోధన సాంకేతిక, సాంప్రదాయాలు, ఆచారాలు, విలువలను సమగ్రపర్చడం అనే అంశాలపై నిర్వహించిన జాతీయ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. విద్యార్థుల మేదస్సు పెంపొందడానికి ఇలాంటి సదస్సులు దోహదపడుతాయన్నారు. విద్యా రంగ వ్యాప్తికి ప్రభుత్వం ఎంతో సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. కళాశాల చైర్మన్ వి.రాజశేఖర్, కమిటీ సభ్యులు డాక్టర్ డి.ఎన్.రావ్, కె.హరి చంద్రప్రసాద్, సి.హెచ్.అచ్యుత రామ్‌ప్రసాద్, డిప్యూటీ డైరెక్టర్ ఎన్.అరుణలు మాట్లాడుతూ చదువుతోనే మనిషి గొప్పవాడు కాగలుగుతాడన్నారు. విద్యార్థులు విద్యాపరంగా అభివృద్ధి చెంది సమాజాభివృద్ధికి పాటుపడాలన్నారు.

ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ మహ్మద్

విజ్ఞాన జ్యోతి కళాశాలలో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్ మహ్మద్

ఇలాంటి సదస్సులతో విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ టి.రమా, డైరెక్టర్ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న అలేఖ్య పుంజాల

రేపు భక్త రామదాసు జయంతోత్సవాలు

సైఫాబాద్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: సుప్రసిద్ధి భక్తరామదాసు 392వ జయంతి ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నామని సంగీత నాటక అకాడమీ అధ్యక్షురాలు డా. అలేఖ్య పుంజాల తెలిపారు. మార్చి 2వ తేదీన ఎల్‌బి ఇండోర్ స్టేడియంలో ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 6.30 గంటల వరకు భక్త రామదాసు జయంతి ఉత్సవాలు జరుగుతాయని చెప్పారు. శుక్రవారం కళాభవన్‌లో ఆమె ఉత్సవాలకు సంబంధిన బ్రోచర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ప్రతి ఏడాది తమిళనాడు రాష్ట్రంలో జరిగే త్యాగరాజ ఆరాధనోత్సవాల మాదిరిగా ఇకపై తెలంగాణలో ప్రతి ఏడాది భక్త రామదాసు జయంతి ఉత్సవాలు అధికారికంగా జరుగుతాయన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి 26 సంగీత జ్ఞాన బృందాలు పేరును నామోదు చేసుకున్నాయని 600 మందికిపైగా సంగీత కళాకారులు పాల్గొంటారని ఆమె తెలిపారు. త్సవాలను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రారంభిస్తారని, అలాగే మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, ధనసరి సీతక్క, సాంస్కృతిక కార్యదర్శి స్మితసభర్వాల్ తదితరులు హాజరవుతారని చెప్పారు. సమావేశంలో బి.మనోహర్, ఆర్.వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలపై అమ్మవారి ఆశీస్సులు ఉండాలి : ఎమ్మెల్యే



రేణుకా ఎల్లమ్మ దేవాలయంలో పూజలుచేస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్ తదితరులు

కంటోన్మెంట్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: ప్రజలపై ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ఉంటే ఏదైనా సాధించగలుగుతామని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ అన్నారు. శుక్రవారం బొల్లారం శ్రీరేణుకా ఎల్లమ్మ దేవాలయం వార్షికోత్సవ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ చింతల వేణుగోపాల్ రెడ్డి, ఆలయ అధ్యక్షులు నరహరి, నాయకులు అరుణ్, రవిందర్ రెడ్డి, ప్రేమ్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

అన్నం ప్రరబ్రహ్మ స్వరూపం : జంపన

కంటోన్మెంట్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: అన్నం పరబ్రహ్మ స్వరూపమని, పేదలకు అన్నదానం చేసేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంప ప్రతాప్ అన్నారు. అమావాస్యను పురస్కరించుకొని శుక్రవారం 1వ వార్డు బాపూజీ నగర్‌లోని శ్రీదేవి నల్లపోచమ్మ ఆలయం, చిన్నతోకట్టలోని కట్టమైసమ్మ ఆలయాల వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జంపన మాట్లాడుతూ ప్రతి అమావాస్యకు ఆలయ నిర్వాహకులు అన్నదానం నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ పౌండేషన్ వ్యవస్తాపకులు ప్రకాశ్ భాటియా, ఆలయ కమిటీ సభ్యులు నర్సింహా, రామారావు, అజిత్, శ్రీకాంత్, నరేందర్, జహింగీర్, చిన్నతోకట్ట ఆలయ కమిటీ సభ్యులు జాజుల క్రాంతి, సాయి, విఠల్ రావ్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి : సిఐ

కంటోన్మెంట్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: సైబర్ నేరాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని బోయిన్‌పల్లి ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణరెడ్డి అన్నారు. సైన్స్ ఫేర్‌ను పురస్కరించుకొని శుక్రవారం పెన్షన్‌లైన్‌లోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన సదస్సులో పాల్గొని సైబర్ నేరాలపై పలు సూచనలు ఇచ్చారు. పోలీసులతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో ఉంటూ ఉన్నత చదువులు చదువుకొని మంచి భవిష్యత్తు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శివశంకర్, డిఐ, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో 868 దరఖాస్తులు

ప్రజావాణిలో దరఖాస్తులు అందజే

హస్త కళలను ప్రోత్సహించటమే ప్రధాన లక్ష్యం

చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

హస్తకళా ప్రదర్శనను ప్రారంభిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ముషీరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త: కనుమరుగవుతున్న హస్తకళలను ప్రోత్సహించటమే ప్రధాన లక్ష్యంగా గోల్కొండ హ్యాండీ క్రాఫ్ట్స్ మరియు టెక్స్‌టైల్స్ మేళాను ఏర్పాటుచేయటం జరిగిందని తెలంగాణ చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. శుక్రవారం లోయర్ ట్యాంక్‌బండ్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో తెలంగాణ హస్తకళల అభివృద్ధి సంస్థ, జాతీయ బ్యాంకు నాబార్డ్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రాఫ్ట్స్, టెక్స్‌టైల్స్ మేళాను ఆయన తెలంగాణ హస్తకళల అభివృద్ధిసంస్థ మేనేజింగ్ డైరెక్టర్, ప్రభుత్వ, పరిశ్రమలు, వాణిజ్య శాఖ ప్రిన్స్‌పల్ సెక్రటరీ శైలజారామయ్యర్, నాబార్డ్ చీఫ్ జనరల్ మేనేజర్ బి.ఉదయభాస్కర్‌తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హస్తకళాకారులను ప్రోత్సహించి, వారి కళలకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషిచేస్తోందని తెలిపారు. శైలజా రామయ్యర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 28 నుండి మార్చి 9 వరకు కొనసాగే ఈ ప్రదర్శనలో చేనేత వస్త్రాలు, డోక్రా కళారూపాలు, చెరియాల్ పెయింటింగ్స్, బిద్రి, నిర్మల్ పెయింటింగ్స్, వెదురు, ఇత్తడి కళారూపాలు, జ్యూట్ వస్తువులు, ముత్యాలు, ఇమిటేషన్ జ్యూవెలరీ తదితర అనేక కళా రూపాలు ఇక్కడ అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా 11 మంది కళాకారులను స్టేట్ అవార్డులకు ఎంపికచేసి బహుమతులు అందచేశారు. మొదటి బహుమతిగా రుక్యాబాయ్ అనే మహిళకు 50 వేల నగదు బహుమతి ఇచ్చి శాలువాతో సత్కరించారు. రెండవ బహుమతిగా 40 వేల రూపాయలు, మూడవ బహుమతిగా 35 వేల రూపాయలు, నాలుగవ బహుమతి నుండి 11 వరకు 20 వేల రూపాయల నగదు బహుమతులు అందచేశారు.

పట్టణ పాలనలో ఆరోగ్యం కీలక పాత్ర

హైదరాబాద్, ఫిబ్రవరి 28,ప్రభాతవార్త: నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అనిమల్ బయోటెక్నాలజీలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జరిగిన కార్యక్రమంలో జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి ముఖ్య అతిథిగా హాజరై ఒకఆరోగ్యం ప్రజారోగ్యం మరియు పట్టణ పాలనలో దాని భూమిక అన్న అంశంపై ప్రసంగించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నేషనల్ సైన్స్ డే కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో గౌరవంగా భావిస్తున్నానని, ఈ రోజు సర్ సి.వి. రామన్‌ను స్మృతులను స్మరించుకుంటూ భవిష్య త్తును రూపొందించడంలో సైన్స్ కీలక పాత్రను హైలైట్ చేసిన రోజన్నారు. సైన్స్ సమాజాన్ని ప్రగతి పథంలో నడిపించే ప్రాముఖ్యతను ఆయన చెప్పారు. ఒక ఆరోగ్యం దృక్పథాన్ని అవలభించడం ద్వారా ప్రజారోగ్యం, జంతు ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ పరస్పర సంబంధాన్ని అర్థం చేసుకోవడం సమర్థవంతమైన పట్టణ పాలనకు కీలకంగా మారు తుందని ఇలంబర్తి పేర్కొన్నారు.జీహెచ్ఎంసీ వివిధ ఆరోగ్య, పర్యావరణ ప్రాజెక్ట్‌ల ద్వారా ఒక ఆరోగ్య విధానాన్ని అమలు చేయడానికి చేస్తున్న కృషిని ఆయన వివరించారు. నగరాలు వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో ప్రజారోగ్యం, జంతు వుల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ అంతర్గతంగా అనుసంధానమై ఉన్నాయని, దీనిని గుర్తించి చర్యలు తీసుకోవడం అనివార్యమని వివరిం చారు. భారత్‌లో ప్రతి ఏడాది 18,000 నుండి 20,000 మరణాలు సంభవిస్తున్నాయని, వీరిలో ఎక్కువ మంది 15 సంవత్సరాల లోపు వయస్సు గల పిల్లలన్నారన్నారు. జీహెచ్ఎంసీ రేబిస్ నియంత్రణ ప్రయత్నాలలో భాగంగా 80 శాతం వీధికుక్క స్టెరిలైజేషన్ చేపట్టి రేబిస్ నియంత్రణ చర్యలు తీసుకుంటుంది. సామూహిక టీకాకార్యక్రమాలు, బాధ్యతాయుతమైన పెంపుడు జంతువుల యాజమాన్యం, కుక్కకాటు నివారణకు ప్రజలకు అవగాహన కల్పించడం చాలా కీలకమన్నారు. కలుషిత మైన నీరు, అపరిశుభ్ర ఆహారం, క్రాస్‌కాలుష్యం వల్ల ఆహార సంబంధిత వ్యాధులు పెరుగుతున్నాయని జీహెచ్ఎంసీ సురక్షితమైన ఆహార ఉత్పత్తి, నిల్వ, పంపిణీని నిర్ధారించడంతో కఠిన నియంత్రణలు అమలు చేస్తుందన్నారు.

చెరువులకు జీవకళ..

పునరద్ధరణపై హైడ్రా ఫోకస్

ముమ్మరంగా సాగుతున్న సుందరీకరణ

మొదటిదశలో 6చెరువుల్లో పనులు

క్షేత్రస్థాయిలో పర్యటించిన కమిషనర్ రంగనాథ్

జూన్‌నాటికి పనులను పూర్తయ్యేలా చర్యలు

ఉప్పల్ నల్లచెరువును పరిశీలిస్తున్న కమిషనర్ రంగనాథ్, హైడ్రా అధికారి బాచిరెడ్డి తదితరులు

హైదరాబాద్, ఫిబ్రవరి 28,ప్రభాతవార్త: నగరంలో చెరువుల పునరుద్ధరణ, సుందరీకరణ పనులను హైడ్రా వేగవంతం చేసింది. ఈ మేరకు శుక్రవారం లేక్ ప్రొటెక్షన్ కమిటీ చైర్మన్, హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.నగరంలో చెరువుల పునరుద్ధరణ, సుందరీకరణ పనులకు సంబంధించి విమోస్ టెక్నో క్రాట్స్ రూపొందించిన డీపీఆర్(డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు), కాన్సెప్ట్‌లను పరిశీలించి పనుల పురోగతిని సమీక్షించారు. మొదటివిడతగా చేపట్టిన 6 చెరువులలో సున్నంచెరువు, తమ్మిడికుంట, కూకట్‌పల్లి నల్లచెరువు, ఉప్పల్ నల్లచెరువు, భుమ్రుఖ్ ఉద్దీన్‌దౌలా చెరువులను కమిషనర్ సందర్శించారు. స్థానికులతో మాట్లాడి చెరువుల పునరుద్ధరణ పనులకు సహకరించాలని కోరారు.సుందరీకరణ పనులకు ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని, ఈ బాధ్యతను హైడ్రాకు అప్పగించిందన్నారు. స్థానికుల నుంచి మంచి సహకారం అందడం ఆనందించదగ్గ విషయమని త్వరలో చెరువుల్లో జీవకళను అందరూ చూస్తారన్నారు.అలాగే బఫర్ జోన్లలో ఇంటి స్థలాలు కోల్పోయిన వారికి ప్రభుత్వం టీడీఆర్ కింద సహాయం అందిస్తుందని ఇప్పటికే నివాసాలున్న ఇళ్లను కూల్చబోమని ఎవరూ ఆందోళన చెందాల్సిన పని లేదన్నారు. సుందరీకరణ పనుల్లో ఎక్కడా నివాసాలను తొలగించమని పునరుద్ధరణతో మీ ప్రాంతాలన్నీ ప్రాధాన్యతను సంతరించుకుంటాయని కమిషనర్ పేర్కొన్నారు.

డీవాటరింగ్ పనులపై దృష్టి..

దాదాపు రూ.58.50 కోట్లతో సున్నంచెరువు, తమ్మిడికుంట, కూకట్‌పల్లి నల్లచెరువు, ఉప్పల్ నల్లచెరువు, రాజేంద్రనగర్‌లోని భమ్రుఖ్ ఉద్దీన్ దౌలాచెరువు, బతుకమ్మకుంట చెరువులను మొదటి విడతగా హైడ్రా అభివృద్ధి చేస్తున్న విషయం విధితమే. అయితే ప్రస్తుతం యీ చెరువులలో డీవాటరింగ్ పనులను హైడ్రా చేపట్టింది. ముందుగా చెరువుల్లో వున్న వ్యర్థ జలాలను బయటకు పంపి డ్రై చేస్తున్నారు. వచ్చే జూన్ నాటికి ఈ పనులు పూర్తి చేయాలనే లక్ష్యంతో హైడ్రా ముందుకెళ్తోంది.

మురుగు నీరు శుద్ధి ..వాకింగ్ ట్రాక్

హైదరాబాద్‌లోని చెరువులకు మహర్దశ పట్టనుంది. సహజ పద్ధతుల్లోనే మురుగుతో నిండిన చెరువులను తాగునీటి జలవనరులుగా తీర్చిదిద్దేందుకు హైడ్రా పనులు మొదలుపెట్టింది. బెంగళూరులో కలుషిత నీటితో కాలుష్య కాసారంలా మారిన చెరువులు ఆక్రమణలతో కనుమరుగైన చెరువులకు అక్కడి ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు మంచినీటి జలవనరులుగా మార్చేందుకు నిత్యం ప్రయత్నాలు చేస్తూనే ఉన్నాయి. ఆనంగద్ మల్లిగవాడ్ అనే వ్యక్తి తన ఇంజినీరింగ్ ఉద్యోగాన్ని వదిలేసి చెరువులను కాపాడటమే లక్ష్యంగా 2017 నుంచి 35 చెరువులకు పూర్వ వైభవం తీసుకొచ్చారు. అలాంటి పరిస్థితిని తీసుకువచ్చేందుకు హైడ్రా చర్యలు చేపట్టనుంది. చెరువులవద్ద కోట్ల రూపాయలు వెచ్చించి మురుగు శుద్ధి కేంద్రాలు ఏర్పాటు చేయడం, చుట్టూ వాకింగ్ ట్రాక్ అభివృద్ధికి రూ.కోట్లలో వెచ్చిస్తున్నారు. దుర్గం చెరువు అభివృద్ధికి ఓ కార్పొరేట్ సంస్థతో రూ.60కోట్లకుపైగా జీహెచ్ఎంసీ ఖర్చు చేయించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో బెంగళూరులో నామమాత్రపు ఖర్చుతో జలవనరులు మెరుగుపడుతుండటం ఆసక్తి రేకెత్తిస్తోంది. చెరువులకు వరద నీటితోపాటు, మురుగునీటి నాలాలు ఉంటాయి. విస్తీర్ణం ఆధారంగా ఆయా చెరువులను ఆనంద్ పూర్తిగా తవ్వేవారు. పూడిక తొలగిస్తారు, క్రమపద్ధతిలో చెరువు అడుగు భాగాన్ని చదును చేస్తారు, చుట్టూ కట్టనిర్మించడం మొదటి దశలో చేస్తారు. కట్ట నిర్మాణం పూర్తయ్యాక చెరువు మధ్యలో మరోకట్ట నిర్మించి ఓ వైపున వరద నీరు, మరోవైపు మురుగునీరు నిల్వ ఉండేలా ఏర్పాటు చేస్తారు. చెరువులోకి మురుగు వ్యర్థాలను తీసుకొచ్చే అన్ని పైపులైన్లను ఓ ప్రాంతంలో లింక్ చేస్తారు. ఆ ప్రాంతం తటాకం కంటే ఎత్తులో ఉంటుంది. ఆ క్రమంలో మరో మూడు వడపోత కుంటలను ఏర్పాటు చేస్తారు. మొదటి కుంటలో చెట్లు, రెండో కుంటలో పెద్ద రాళ్లు ఉంచుతారు, మూడో కుంటలో కంకర, ఇసుక మిశ్రమాన్ని భారీగా పోస్తారు. దీంతో మురుగు నీరు చెట్ల మధ్య నుంచి ప్రవహిస్తూ రాళ్లు, కంకర, ఇసుక, వేర్వేరు మొక్కలను దాటు కుంటూ వెళ్లిన నీరు పరిశుభ్రంగా మారుతుంది.

పేరుకే ఫ్రీక్వెన్సీ !

రద్దీ వేళల్లో మెట్రో ప్రయాణికులకు తప్పని నిరీక్షణ

హైదరాబాద్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

"మెట్రో రైళ్లు ప్రయాణికులతో కిక్కిరిసిపోతున్నాయి. కనీసం నిలబడటానికి చోటు ఉండటం లేదు. కదలడానికి..మెదలడానికి అవకాశం ఉండటం లేదు..మెట్రో కోచ్‌లు పెంచండి..3 కోచ్‌లు ఉన్న మెట్రో రైలును 6 కోచ్‌ల వరకు పెంచండి" ఇదీ గత కొన్ని నెలలుగా మెట్రో ప్రయాణికులు చేస్తున్న డిమండ్ ఇది. నగరంలో రద్దీ వేళల్లో మెట్రో రైళ్లు కిక్కిరిసిపోతున్నాయి. ప్రతి నాలుగైదు నిమిషాలకోసారి మెట్రో రైలు నడుపుతామన్న అధికారుల మాటలకు ప్రకటనలకే పరిమితమవుతున్నాయని ప్రయాణికులు గగ్గోలు పెడుతున్నారు. కొన్నిసందర్భాల్లో 8 నుంచి 10 నిమిషాల పాటు నిరీక్షణ తప్పడం లేదని చెబుతున్నారు. కొన్ని సార్లు ఉద్యోగులు, విద్యార్థులు, వివిధ వృత్తి, ఉద్యోగ, వ్యాపారాల నిమిత్తం మూడు మెట్రో కారిడార్ల పరిధిలోని 54మెట్రో స్టేషన్లకు చేరుతున్న ప్రయాణికులు ప్లాట్‌ఫారాలపై కిక్కిరిసిపోతున్నారు. రైలులోకి ప్రవేశించే సమయంలోనూ తోపులాట తప్పడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక బోగీల్లోనూ బయటి వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఏసీని పెంచడం లేదా తగ్గించడం చేస్తున్నట్లు అధికారులకు చెబుతున్నారు. కానీ.. మధ్యాహ్నం వేళల్లో బోగీల్లో ఉక్కపోతతో ప్రయాణికులు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. మహిళలు, చిన్నారులు, వృద్ధులు విలవిల్లాడుతున్నారు. మెట్రో రైల్లో ప్రయాణికుల రద్దీ అనుగుణంగా కోచ్‌లను పెంచడం లేదని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మూడు కోచ్‌లతో నడుస్తున్న మెట్రో రైలుకు ఆరు కోచ్‌ల వరకు ఏర్పాటు చేసి రద్దీ లేకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. మెట్రో అధికారుల పర్యవేక్షణ లోపంతోనే తరచూ ఇలాంటి సమస్యలు తలెత్తుతున్నాయని ప్రయాణికులు అంటున్నారు.

పెరుగుతున్న ప్రయాణికుల సంఖ్య..

నగరంలో మెట్రో రైళ్లలో రద్దీ క్రమంగా పేరుగుతోందని మెట్రో వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం సాధారణ రోజుల్లో మూడు కారిడార్లతో కలిసి రద్దీ 4.5 నుంచి 5లక్షలుకాగా.. సెలవురోజుల్లో రద్దీ 5.5 లక్షలకుపైగా చేరవవుతోందని పేర్కొన్నాయి. సాధారణ రోజుల్లో అత్యధికంగా ఎల్బీనగర్ - మియాపూర్ నిత్యం సరాసరిన సుమారు 2.75 లక్షల మంది జర్నీ చేస్తున్నారని.. ఆతర్వాత నాగోల్ - రాయదుర్గం మార్గంలో 2.5లక్షల మంది రాకపోకలు సాగిస్తున్నారని.. ఇక జేబీఎస్ - ఎంజీబీఎస్ రూట్‌లలో రద్దీ.... వేలుగా ఉంటుందని తెలిపాయి. నగరంలో అన్ని మెట్రో స్టేషన్ల వద్ద ప్రయాణికులు తమ ద్విచక్ర వాహనాలు, కార్లను పార్కింగ్ చేసుకునే అవకాశం లేకపోవడం, పార్కింగ్ ఉన్న చోట చార్జీల బాదుడు షరామామూలే. సమీప కాలనీలు, బస్తీలకు చేరుకునేందుకు ఆటోలు, క్యాబ్‌లను ఆశ్రయించి జేబులు గుల్ల చేసుకోవాల్సి వస్తోందని ప్రయాణికులు అంటున్నారు. ఇటీవలి కాలంలో పలు మెట్రో స్టేషన్లలో మద్యభాగం (కాన్‌కోర్స్) వద్ద చిరువ్యాపారాలు ఏర్పాటు చేసుకునేందుకు నిర్మాణ సంస్థ అవకాశం ఇచ్చింది. ఈ ప్రాంతంలో నిత్యావసరాల దుకాణాలు ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు. దీంతో రైలు దిగిన వెంటనే సిటీజన్లు వస్తువులను కొనుగోలు చేసే అవకాశం ఉంటుందని చెబుతున్నారు.

రద్దీకి అనుగుణంగా కోచ్‌లను పెంచాలి: సిపిఎం

మెట్రో ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా కోచ్‌లను పెంచాలని సిపిఎం డిమాండ్ చేస్తోంది. ఈ మేరకు ఆపార్టీ నాయకులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇప్పటికే మెట్రో భవన్ వద్ద ధర్నా నిర్వహించి, మెట్రో ఎండి ఎన్వీఎస్‌రెడ్డికి వినతిపత్రం కూడా ఇచ్చారు.రద్దీకి అనుగుణంగా మూడు కోచ్‌లు ఉన్న మెట్రో రైలును ఆరు కోచ్‌ల వరకు పెంచాలని నగర కార్యదర్శి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ప్రయాణికుల అవసరాలను, ఇబ్బందులను ఏమాత్రం పరిగణలోకి తీసుకోవడం లేదని మండిపడ్డారు.

ఆత్మ సేవలను వినియోగించుకునేందుకు చర్యలు తీసుకుంటా

-తెలంగాణ వ్యవసాయ శాఖ కమిషన్ చైర్మన్ ఎం.కోదండ రెడ్డి

ఎం.కోదండరెడ్డికి వినతిపత్రాన్ని అందిస్తున్న కృష్ణనాయక్ తదితరులు

హైదరాబాద్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: రాష్ట్రంలో వివిధ జిల్లాల్లో వ్యవసాయ సాంకేతిక నిర్వహణ ఏజెన్సీ(ఆత్మ) సేవలను వినియోగించుకునేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటానని తెలంగాణ వ్యవసాయ శాఖ కమిషన్ చైర్మన్ ఎం.కోదండరెడ్డి హామీ ఇచ్చారు. శుక్రవారం వ్యవసాయ సాంకేతిక నిర్వహణ ఏజెన్సీ(ఆత్మ) అసోసియేషన్ సభ్యులు చైర్మన్‌ను కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఆత్మద్వారా గతంలో రైతులకు క్షేత్రస్థాయిలో ప్రదర్శనలు, విజ్ఞాన యాత్రలు ఏర్పాటు చేసి పంట దిగుబడి పెరిగేవిధంగా కార్యక్రమాలు జరిగి రైతాంగానికి ఎంతో ఉపయోగపడేవని, కాని. గత కొన్ని సంవత్సరాలుగా ఆత్మ ద్వారా ఎలాంటి వ్యవసాయ కార్యక్రమాలు చేపట్టకపోవడం వలన వ్యవసాయ ఖర్చులు పెరిగి దిగుబడులు తగుతున్నాయని చైర్మన్ దృష్టికి సభ్యులు తీసుకువచ్చారు. వ్యవసాయ సాంకేతిక నిర్వహణ ఏజెన్సీ(ఆత్మ)కు పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని ప్రతినిధులు కోరారు. వెంటనే స్పందించిన కోదండ రెడ్డి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రితో పాటు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి త్వరగా సమస్యలను పరిష్కరించే విధంగా తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కమీషన్ సభులు భవాని, భూమి సునీల్ కుమార్‌తో పాటు అన్నీ జిల్లాల అభ్యుదయ రైతులు వంగాల వెంకట్ రెడ్డి, హుజురాబాద్, కె.శ్రీనివాస్‌రావు(మిర్యాలగూడ), ఆత్మ డివిజన్ చైర్మన్, రైతులు ఎస్‌కె.భాషా, కొర్ర శక్రునాయక్, ఎ.మధు నాయక్, రామారావు, ఆత్మ యూనియన్ ప్రెసిడెంట్ ఎ.కృష్ణనాయక్, ఉపాధ్యక్షుడు చరణ్, సంయుక్త కార్యదర్శి సురేందర్‌రెడ్డి, రవీందర్, మౌనిక, శ్రీవిద్య, అర్చన, షీలా తదితరులు పాల్గొన్నారు.

మాతృభాషను మరవద్దు : గవర్నర్

ఆంధ్రసరస్వతి బాలిక ఉన్నత పాఠశాల ఉత్సవాల్లో పాల్గొన్న గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

గోషామహల్, ఫిబ్రవరి 28ప్రభాతవార్త: ప్రతిఒకరూ తల్లితో సమానమైన మాతృభాషను మరవ కూడదని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ అన్నారు. శుక్రవారం బేగంబజార్ ఫీల్ ఖానాలోని ఉన్న ఆంధ్రసర్వసతి బాలిక ఉన్నత పాఠశాల శతాబ్ది ఉత్సవాల్లో బిజెపి పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, జిహెచ్ఎంసి ఫ్లోర్‌లీడర్ గొంటి శంకర్‌యాదవ్‌తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన ఆంధ్ర సర్వసతి బాలికల ఉన్నత పాఠశాల వ్యవస్థాపకులు కొండా వెంకట్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాలికలు విద్య ద్వారానే సమాజంలో అభివృద్ధి సాధిస్తారని అన్నారు. బాలికలకు చదువుతో పాటు, క్రీడలు, సాంస్కృతిక రంగాలలో రాణించేందుకు ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు ప్రోత్సాహించాలని కోరారు.ఎంతో దూరదృష్టితో వందేళ్ల క్రితం బాలికలకు ఉన్నత విద్యను అందించాలనే ఉద్దేశంతో ఈ పాఠశాలలను ప్రారం భించడం అభినందనీయమన్నారు. ఈసందర్భంగా పాఠశాలలో విద్యభోదలను చేసిన ఉపాధ్యా యులు, ప్రధానోపాధ్యాయులు పాఠశాల అభివృద్ధి కోసం సహకారాన్ని అందించడం గొప్ప విషయమన్నారు. సహకారాన్ని అందించిన వారికి గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కన్యావిద్యాసమితి అధ్యక్షుడు గుబ్బ నాగేంద్రరావు, సెక్రటరీ ధన్‌రాజ్ సోని, కోశాధికారి బి.హన్‌మంత్‌రావు, ఉపాధ్యక్షులు రాంచంద్రారెడ్డి, కమిటి సభ్యురాలు అరుణ జ్యోతి,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మజ, రాఖి, అరుంధతి, అంజనాదేవి, సుగణలతోపాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. కాగా అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన కూచిపూడి, భరతనాట్యంను తిలకించారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

గచ్చిబౌలిలో ప్రారంభమైన విజ్ఞాన్ వైభవ్-2025

ప్రదర్శనలో ఆకట్టుకుంటున్న క్షిపణులు, రాకెట్ లాంఛర్లు, యుద్ధ ట్యాంక్‌లు.. తరలివచ్చిన యువతతో కిక్కిరిసిన గచ్చిబౌలి స్టేడియం

అర్జున్ యుద్ధ ట్యాంకు

రుద్రం మిస్సైల్

తిలకించేందుకు తరలివచ్చిన యువతతో కిక్కిరిసిన గచ్చిబౌలి స్టేడియం

గచ్చిబౌలి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని యువతను సైన్స్ ఆండ్ టెక్నాలజీలో ప్రోత్సహించేందుకు గచ్చిబౌలిలోని జీఎంసి బాలయోగి స్టేడియంలో భారత ఆయుధశక్తి, సామర్థ్యాలను తెలియజేసే విజ్ఞాన్ వైభవ్-2025 ప్రదర్శనను శుక్రవారం ప్రారంభించారు. భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతులమీదుగా శుక్రవారం ప్రారంభించిన ఈ ప్రదర్శన శని, ఆదివారాలు రెండు రోజులపాటు ప్రజలకు అందుబాటులో ఉండనుంది.ఈ సందర్భంగా శుక్రవారం రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి ప్రదర్శనను తిలకించే అవకాశం కల్పించగా, నగరంలోని వివిధ పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థులు, యువత పెద్దఎత్తున తరలివచ్చారు. శని, ఆదివారాలలో ఈ ప్రదర్శనను తిలకించవచ్చని, ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ఈ ప్రదర్శనకు మూడు రోజుల్లో మొత్తం 20 వేల మంది వస్తారని నిర్వాహకులు అంచనా వేయగా, మొదటి రోజే 10 వేలమంది వరకు హాజరుకావడంతో స్టేడియంలో యువోత్సాహంతో మారుమ్రోగింది.

ప్రదర్శనలో త్రివిధ దళాల ఆయుధ సామాగ్రి...

నగరంలో మొదటిసారిగా ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనలో భారత త్రివిధ దళాలు ఉపయోగించే అత్యాధునిక ఆయుధ సామాగ్రిని ప్రదర్శనలో ఉంచారు. మొత్తం 220 స్టాళ్లను ఏర్పాటుచేసి రక్షణ రంగ ఉత్పత్తులు, టెక్నాలజీలను, ఆయుధాలు, విడిభాగాలను, ఎయిర్‌ఫోర్స్ టెక్నాలజీ, ఫ్లయింగ్ క్లాత్స్ ప్రదర్శనకు ఉంచారు. రక్షణ పరికరాలు, ఆయుధాలను తయారుచేసే డిఆర్‌డిఎల్, డిఆర్‌డిఓ, ఇస్రో,మిథాని,బీడీఎల్, బిఈఎల్, ఈసిఐఎల్‌లు రూపొందించిన స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన ఆయుధ సంపత్తి వివరాలను ప్రదర్శనలో శాస్త్రవేత్తలు సామాన్యులకు వివరిస్తున్నారు.

- మన రక్షణ రంగ పాటవాన్ని చాటిచెప్పే అగ్ని, బ్రహ్మోస్, ఆకాష్, ప్రళయ్ బాలిస్టిక్ క్షిపణులు ప్రదర్శనకే ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి
- రక్షణశాఖ అమ్ములపొదిలో త్వరలో చేరనున్న మ్యాన్ పోర్టబుల్ యాంటీ ట్యాంక్ ఎంపిఏటిజిఎం మిస్సైల్స్‌ను ప్రదర్శలో ఉంచారు.
- రిమోట్‌తో పనిచేసే పేలుడు పదార్థాలను నిర్వీర్యం చేసే, బరువైన వస్తువులను తరలించేందుకు ఉపయోగించే డక్ష్ డిఫ్యూజర్‌ను ప్రదర్శనలో ఏర్పాటు చేశారు.
- పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన గాలిలో నుంచి భూమి మీదకు ప్రయోగించే రుద్రం మిస్సైల్ కనువిందు చేస్తుంది.
- ఫైరింగ్ రేంజ్‌లో వరల్డ్ రికార్డు సొంతం చేసుకున్న ఆర్టిలరీ గన్ సిస్టం ఏటిఏజిఎస్‌ను ప్రదర్శనలో ఉంచారు.
- భూమి మీద నుంచి శత్రువుల హెలికాప్టర్లు, ఎయిర్ క్రాఫ్ట్‌లు, యుఏవిలను కూల్చివేసే క్యూఆర్ ఎస్ఏఎం మిస్సైల్స్ ఏర్పాటు చేశారు.
- డిఆర్‌డిఓ అభివృద్ధి చేసిన వీల్ యుద్ధ ట్యాంక్‌లు, అర్జున్ యుద్ధ ట్యాంక్‌లు ప్రదర్శనలో ఆకట్టుకుంటున్నాయి.
- డిఆర్‌డిఓ యువ శాస్త్రవేత్తలు రూపొందించిన అత్యాధునిక డ్రోన్‌తో ఫైరింగ్ చేసే 'గన్ ఆన్ డ్రోన్' ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది.

ఆధునిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవడంలో

తెలంగాణ జైళ్ల శాఖది మొదటి స్థానం

ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్ అందజేస్తున్న పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు డైరెక్టర్ వి.వి.శ్రీనివాసరావు

సైదాబాద్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: ఆధునిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవడంలో తెలంగాణ జైళ్ల శాఖ దేశంలోనే ముందుందని తెలంగాణ రాష్ట్ర పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు డైరెక్టర్ వి.వి.శ్రీనివాసరావు అన్నారు. సికాలో శుక్రవారం జరిగిన జైళ్ల శాఖ సిబ్బందికి ఆధునిక ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్ పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిదిజగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్యూడిషియల్, జైళ్లశాఖ, పోలీసు, ఫోరెన్సిక్ శాఖలు సమన్వయంతో పని చేయడం ద్వారా నేరాలను అదుపు చేయడంతో పాటు వాటిని నివారించడానికి దోహద పడుతుందన్నారు. అత్యాధునిక సాంకేతిక పరి జ్ఞానంతో జైళ్లశాఖలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని అన్నారు. జైళ్ల శాఖ డిజి డాక్టర్ సౌమ్య మిశ్రా మాట్లాడుతూ జైళ్ల శాఖలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడానికి రాష్ట్రప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. దీనిలో భాగం గానే రాష్ట్రంలోని అన్ని జైళ్లకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన పరికరాలను అందజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జైళ్ల శాఖ ఐజి వై.రాజేష్, డిఐజిలు డాక్టర్ డి.శ్రీనివాస్, ఎం.సంపత్, జైళ్ల శాఖ అధికారులు, వివిధ జిల్లాల నుంచి వచ్చిన జైలు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సైన్స్‌ఫేర్

విద్యార్థుల ప్రతిభను కొనియాడిన ఎంఈఓ పాండు

లిటిల్‌స్కాలర్స్‌టెక్నో స్కూల్‌లో సైన్స్‌ఫేర్‌ను ప్రారంభిస్తున్న ఏంఈఓ పాండు

ఆమనగల్లు,ఫిబ్రవరి 28,ప్రభాతవార్త: భవిష్యత్తులో విజ్ఞాన శాస్త్రం, సాంకేతిక రంగాలను బలోపేతం చేసేందుకు చిన్నప్పటి నుండే చదువుతోపాటు ఆయా రంగాల పట్ల విద్యార్థులకు అవగాహన, ప్రావిణ్యం కల్పించవలసినబాధ్యత విద్యాసంస్థలు, ఉపాధ్యాయులపై ఉందని ఆమనగల్లు మండల ఇంచార్జీ ఎంఈఓ పాండు అన్నారు. పాఠశాలలో నిర్వహించే సైన్స్‌ఫేర్ కార్యక్రమాలతో విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను, ప్రతిభ పాటవాలు వెలికి తీయడమే కాకుండా వారిని ఆయా రంగాల పట్ల ఆసక్తి పెంపొందించవచ్చని ఆయన అన్నారు. లిటిల్‌స్కాలర్స్ టెక్నో స్కూల్‌లో శుక్రవారం నిర్వహించిన సైన్స్‌ఫేర్ కార్యక్రమానికి ఎంఈఓ పాండు ముఖ్య అతిథిగా హాజరైనారు. పాఠశాల చైర్మన్ చుక్కా అల్లాజీగౌడ్, అకాడమిక్ అడ్వయిజర్ జిల్లెల సుదర్శన్‌రెడ్డి, డైరెక్టర్లు చుక్కా సావిత్రిగౌడ్, జిల్లెల సుజాతరెడ్డిలతో కలిసి ఎంఈఓ పాండు రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు తయారుచేసిన వస్తు ప్రదర్శనలను తిలకించారు. ఈసంధర్భంగా ఏర్పాటు చేసిన సైన్స్‌ఫేర్ ప్రారంభోత్సవ సమావేశంలో ఎంఈఓ మాట్లాడుతూ పాఠశాలల్లో నిర్వహిస్తున్న విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కార్యక్రమాలు విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు దోహదపడుతాయన్నారు. మధ్యాహ్నం స్థానిక భవాని ఫంక్షన్ హాలులో సాంస్కృతిక కార్యక్రమాలతో ముగింపు వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చెన్నయ్యగౌడ్, ఉపాధ్యాయ బృందం వెంకటేశ్వరశర్మ,నవ్య,శ్రీజన్య, యాదయ్య, శ్రీశైలం, హైమావతి,మమత, దీప్తి, మౌనిక, తేజ, ఉషారాణి, డాన్స్‌మాస్టర్ ప్రభుశంకర్, ట్రస్మ ఆమనగల్లు డివిజన్ ప్రధాన కార్యదర్శి శ్రీరామ్, ట్రస్మ ప్రతినిధులు నల్లబోలు సుధీర్‌రెడ్డి, అవ్వారి శివలింగం, గోలి శ్రీనివాస్, కోట్ల వెంకటేశ్, ఆమనగంటి సంజీవ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

నీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలి

పెద్దేముల్, పిబ్రవరి 28, ప్రభాతవార్త: వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని నీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలని యంపిడిఓ జర్నప్ప అన్నారు. శుక్రవారంపెద్దేముల్ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో వారాంతపు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యంపిడిఓ జర్నప్ప మాట్లాడుతూ గ్రామాలలో పారిశుద్ధ పనులను ఎప్పటికప్పుడు చేపట్టాలని అన్నారు. ఉపాధిహామి పథకంలో రోజువారి కూలీల సంఖ్యను పెంచుటకుకృషిచేయాలని అన్నారు. విధులలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యంపిఓ రతన్‌సింగ్, ఏపిఓ నర్సిములు పాల్గొన్నారు.

సివి రామన్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

మాట్లాడుతున్న యంపిడిఓ జర్నప్ప

పేద్దేముల్, పిబ్రవరి 28, ప్రభాతవార్త: విద్యార్థులు సివి రామన్‌ను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని యంపిడిఓ జర్నప్ప అన్నారు. శుక్రవారం పెద్దేముల్‌మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల (బాలుర) లో జాతీయ వైజ్ఞానిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యంపిడిఓ జర్నప్ప,జిహెచ్‌ఎం సునిత మాట్లాడుతూ భౌతికశాస్త్రంలో భారతీయ శాస్త్రవేత్త సివి రామన్‌కు ప్రపంచ ప్రసిద్ధ నోబెల్ పురస్కారం దక్కిందని అన్నారు. భారతదేశంలోజన్మించిన సివి రామన్ ప్రపంచ భౌతిక శాస్త్రవేత్తగా ఎదగడం దేశానికే గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ద్యావరి నరేందర్‌రెడ్డి, సంధ్యారాణి, శ్రీధర్, రామలింగేశ్వర్‌రావు, నజీర్ ఆహ్మద్, శంకర్, శిరిషాదేవి, అనురాధ, రాధ, రవికుమార్, యాదగిరి, మధుసుధన్, జయశ్రీ, అనిత, కవిత, ప్రతిభ, సవిత, నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో జనరల్ స్థానాల్లో బిసిల సత్తా చాటాలి

షాద్‌నగర్, ప్రభాతవార్త, ఫిబ్రవరి 28 : రాబోయే స్థానిక ఎన్నికల్లో జనరల్ కోటాలో బీసీల సత్తా చాటాలని బీసీ సేన జిల్లా ఉపాధ్యక్షుడు పసుపుల ముదిరాజ్ అన్నారు. శుక్రవారం నిర్వహించిన బీసీసేన కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయం, వాణిజ్యం, సేవా రంగం, వ్యాపారం, ఉద్యోగాలు ఇలా అన్ని రంగాల్లో తాము అంకిత భావంతో ఎదుగుతూ దేశానికి సహకారం అందిస్తున్నామని, కానీ రాజకీయంగా బీసీల ప్రాతినిధ్యం తక్కువంగా ఉండడంపై తీవ్ర అసమతుల్యత ఉందని, ఈ అసమతుల్యతను తొలగించేందుకు ఈ స్థానిక ఎన్నికలు గొప్ప అవకాశమని అన్నారు. రాజకీయ పార్టీల వాగ్దానాలకు మోసపోకుండా వాస్తవానికి దగ్గరగా ఉన్న నాయకులను ఎంచుకోవాలని, బీసీలను ఓటు బ్యాంకుగా చూసే రోజులు పోయాయని, పాలనలో మనకు రావాల్సిన స్థానం, హక్కు, గౌరవం సాధించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సేన నాయకులు కత్తి చంద్రశేఖరప్ప, భూషం నరేష్, చందులాల్, శివ ముదిరాజ్, తంగేడుపల్లి శంకర్, మల్కాపురం రవి, వరప్రసాద్, సురేందర్ గౌడ్, సాయిలు, మేకల వెంకటేష్, మార్గం భద్రప్ప, మడంపల్లి శివకుమార్, హరికుమార్ తదితరులు పాల్గొన్నారు.

రూ.3 లక్షల విలువ గల 2.8 కిలోల వెండి బహూకరణ

షాద్‌నగర్, ప్రభాతవార్త, ఫిబ్రవరి 28 : ఫరూఖ్‌నగర్ మండలం ఎలికట్ట గ్రామంలోని అంబా భవానీ మాత దేవాలయానికి మొగిలిగిద్ద గ్రామానికి చెందిన కక్కునూరి వెంకటేశం గుప్తా రూ.3 లక్షల విలువ చేసే 2.8 కిలోల వెండి ధారపాత్ర మహాశివుడి అభిషేకం కోసం బహుకరించారు. ఈ పాత్రను భవానీ మాత ఆలయ చైర్మన్ ముత్యాల రాజుకు శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు వెంకటరామిరెడ్డి, ఆంజనేయులు గౌడ్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు. వెంకటేశం గుప్తా కుటుంబ సభ్యులను గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

పాఠశాలలో అకాడమిక్ సైన్స్ ఫేర్...

శంకర్ పల్లి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త: శంకర్ పల్లి నారాయణ పాఠశాలలో ఘనంగా అకాడమిక్ సైన్స్ ఫేర్ ను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డిజిఎం వెంకటవల్లి కుమార్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు ద్వారా పిల్లలలో దాగి ఉన్న సృజనాత్మకత బయటకు వస్తుంది అన్నారు. అకాడమిక్ ఫెర్ లో పాల్గొన్న విద్యార్థులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ దివ్య, కోఆర్డినేటర్లు కనకరాజు, రాధిక, వనిత, డీన్ లు శ్రీకాంత్, కార్తీక్, వీపీలు సనావర్, భాగ్యలక్షి మ్మ, ఏవో రాజేందర్ రెడ్డి, విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేతాజీ విద్య భవన్‌లో వైజ్ఞానిక ప్రదర్శన

కొడంగల్,ఫిబ్రవరి 28ప్రభాతవార్త: కొడంగల్ పట్టణంలోని శ్రీ నేతాజీ విద్య భవన్‌పాఠశాలలో నేషనల్ సైన్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు,ఉపాధ్యాయులు,ప్రముఖ శాస్త్రవేత్త సివి.రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా హజరైన అసిస్టేంట్ ప్రోఫేసర్ బాటనీ పాలమూరు యూనివర్శిటి డాక్టర్ పి.శివకుమార్ సింగ్ మాట్లాడుతూ నేటి బాలలే భారత దేశానికి కీలకం అని కొనియాడారు.విద్యార్థులు రూపొందించిన వైజ్ఞానిక నమూనాలను వీక్షించి,వాటి గురించి అడిగి తెలుసుకొని వారిని అభినందించారు. సివి.రామన్ దేశానికి అందించిన సేవలను,పరిశోధనలను గుర్తు చేశారు.ఈ సందర్భంగా తల్లిదండ్రులు,ఇతర వీక్షకులు పాఠశాలను సందర్శించారు. కార్యక్రమంలో పాఠశాలడైరెక్టర్ అభిలాష్‌రెడ్డి,ప్రిన్సిరాల్ వంశీ, ఉపాధ్యాయులు,విద్యార్థులు ఉత్సహంగా పాల్గొనికార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

అశేష జనవాహిని మధ్య ఘనంగా శివపార్వతుల కళ్యాణం

మహేశ్వరం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త : శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ శివపార్వతుల కళ్యాణోత్సవం శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గం కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జీ, మాజీఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి సతీమణీ విజయలక్ష్మి, మాజీ జడ్పి చైర్ పర్సన్ తీగల అనితా హరినాథ్ రెడ్డితోకలిసిపట్టు వస్త్రాలను అందజేశారు. దేవాలయంలో పంచా మృతాలతో అభిషేకం నిర్వహించి శివపార్వతుల ఊరేగింపునకు స్వాగతం పలికారు. మహేశ్వరం గ్రామ ప్రజలతో పాటు ఇతర ప్రాంతాల నుండి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. వేలసంఖ్యలో భక్తులు పాల్గొని శివ పార్వతుల కళ్యాణాన్ని తిలకించారు. అనంతరం దేవాలయం ప్రాంగణం వద్ద నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను అలరింప చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ అల్లె కుమార్ ముదిరాజ్, కాకి ఈశ్వర్ ముదిరాజ్,రఘుపతి, బంగారుగల్ల లాజర్, సుబాష్, శంకర్, నంది గామ

శివపార్వతుల కళ్యాణంలో పాల్గొన్న భక్తులు.

నరసింహా, హరికృష్ణ, సుధీర్, కాకి కుమార్, ఈవో మురళీ కృష్ణ, ట్రస్ట్ సభ్యులు బాలమణి, ఏకలవ్య, కర్ణ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ రామలింగేశ్వరస్వామికి అన్నాభిషేకం,వసంతోత్సవం

కీసర,ఫిబ్రవరి28,ప్రభాతవార్త:కీసరగుట్ట శ్రీ భవానీరామలింగేశ్వరస్వామి మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో ఐదవ రోజు శుక్రవారం కూడా భక్తుల రద్దీ కొనసాగింది.తెల్లవారు ఝూము నుండే భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనిస్వామివారిని దర్శించుకున్నారు.స్వామివారి దర్శనం అనంతరం రాజ గోపురానికి ఎదురుగా ఉన్న శివ లింగాలకు అభిషేకాలు, పూజలు చేశారు.మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రుద్ర స్వాహకారహోమాలు ఘనంగా జరుగుతున్నాయి.స్వామివారికి మహన్యాస రుద్రాభిషేకం, సామూహిక అభిషేకాలు (మహామండపంలో)అన్నాభిషేకం,ప్రదోష కాలపూజ,హరతి, మంత్రపుష్పం, వసంతోత్సవం, పుష్పయాగం తదితర పూజాకార్యక్రమాలు నిర్వహించారు.

గర్భగుడిలో శివలింగానికి అన్నాభిషేకం

లింగానికి అభిషేకాలు చేస్తున్న భక్తులు

టిటిడి వేద పాఠశాల ఆగమశాస్త్రి పండితులుగణపతి శర్మ పర్యవేక్షణలో హోమం కార్యక్రమాలను నిర్వ హిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ తటాకం నారాయణశర్మ, ఈఓ కట్టా సుధాకర్‌రెడ్డి, ట్రస్టుబోర్డు సభ్యులు నల్ల మధు సూధన్‌రెడ్డి, పోచబోయిన రాజు,కొండబోయిన ప్రవీణ్‌కుమార్, మొరుగు ముత్యాలు, దుండిగల దుర్గా ప్రసాద్‌గౌడ్, సామల అమరేందర్, నల్లోల కుమార్, కందాడి రాజిరెడ్డి, జూపల్లి సాయిలు తదితరులు పాల్గొన్నారు

మాజీ వీఆర్వో భీమిరెడ్డి పార్థివ దేహానికి నివాళులు

కమిటీ చైర్ పర్సన్ దంపతులను పరామర్శించిన ఎమ్మెల్యే

భీమిరెడ్డి పార్థివదేహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్, ప్రభాతవార్త, ఫిబ్రవరి 28: షాద్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సులోచన కృష్ణారెడ్డి ఇంట విషాదం నెలకొనడంతో శుక్రవారం కొందుర్గు మండలం ఆగిర్యాల గ్రామంలో కృష్ణారెడ్డి తండ్రి భీమిరెడ్డి పార్థివ దేహానికి ఘనంగా నివాళులర్పించారు. వీఆర్వోగా ఎన్నో సేవలు అందించి మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్న భీమిరెడ్డి ఆత్మ శాంతించాలని ఎమ్మెల్యే అన్నారు. కృష్ణారెడ్డి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే శంకర్ ధైర్యం చెప్పారు. కృష్ణారెడ్డి కుటుంబానికి ఇదితీరని లోటని ఎమ్మెల్యే శంకర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, రఘు నాయక్, పురుషోత్తం రెడ్డి, కర్ణాకర్, జితేందర్ రెడ్డి, దంగు శ్రీనివాస్ యాదవ్, కుమార్ గౌడ్, రామ్‌రెడ్డి, కేశంపేట మండల పార్టీ అధ్యక్షుడు వీరేశం, మహబూబ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కృష్ణారెడ్డిని పరామర్శించిన జర్నలిస్టులు

కొందుర్గు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి తండ్రి భీమిరెడ్డి మృతిపట్ల పలువురు సానుభూమి తెలిపారు. ఆగిర్యాల గ్రామానికి చెందిన భీమిరెడ్డి అనారోగ్యంతో మృతి చెందడంతో శుక్రవారం సీనియర్ జర్నలిస్టు కేపీ, రాఘవేందర్ గౌడ్, మధురాపురం మాజీ ఎంపీటీసీ భార్గవ్ కుమార్ రెడ్డిలు కృష్ణారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. భీమిరెడ్డి పార్థివ దేహానికి నివాళులర్పించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు విష్ణువర్ధన్ రెడ్డి కొందుర్గు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి తండ్రి భీమిరెడ్డి పార్థివ దేహానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డిని ఓదార్చి ధైర్యం చెప్పారు. ఆయనతో పాటు బీజేపీ నాయకులు లక్ష్మీకాంత్ రెడ్డి, గడ్డమీది రాజు, కిసాన్ మోర్చా జిల్లా నాయకుడు శివారెడ్డి, బోయ అశోక్, రాజు, వెంకటేష్, రాజేష్ నివాళులర్పించారు.

శంకర్‌పల్లిలో ఘనంగా టైలర్స్ డే వేడుకలు

శంకర్‌పల్లి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త: శంకర్‌పల్లి మండల కేంద్రంలో టైలర్స్ డే వేడుకలను టైలరింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు శీలం కోటి శివకుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఉదయం మున్సిపల్ పరిధిలోని బుల్కాపూర్ వార్డులో గల కాళికామాత ఆలయంలో టైలరింగ్ సభ్యులంతా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రధాన చౌరస్తాలో బాణాసంచా కాల్చారు. ఈ సందర్భంగా శివ కుమార్ మాట్లాడుతూ ఫిబ్రవరి 28న ప్రపంచ టైలర్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని, ప్రపంచ వ్యాప్తంగా ట్రైలర్స్ డే ను జరుపుకుంటారని, టైలరింగ్ చేస్తూ సమాజంలో ఆత్మ గౌరవంతో మన కాళ్లపై మనం నిలబడాలన్నారు.

ఎంతోమంది నిరుద్యోగులకు, గృహిణులకు ఉపాధి కల్పించే వృత్తి టైలరింగ్ అన్నారు. కుటుంబ పోషణలో మనవంతుగా చేయూతనందిస్తూ, కుటుంబానికి ఆసరాగా నిలుస్తూ, టైలరింగ్ చేసే ప్రతి ఒక్కరు వృత్తి పరంగా మరింత అభివృద్ధి చెందే విదంగా ప్రభుత్వ పరంగా ఆర్థిక సహాయం అందాలని కోరారు. ఈ సందర్భంగా మండల, మున్సిపల్ టైలరింగ్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సభ్యులు జగన్, శివకుమార్, సతీష్, దేవరాజ్, యాదయ్య, బిక్షపతి, రాజు, శ్రీనివాస్, ప్రభు, వెంకట్రావు, మహేష్ కుమార్, రమేష్ కుమార్, సురేష్ కుమార్, పద్మయ్య, రాములు, రవి, ఆరిఫ్, సాదత్, టవర్ సతీష్, శంకర్, శ్రీను, ప్రసాద్, శ్రీరామ్, మదన్ ఉన్నారు.

పాఠశాలలో అకడమిక్ సైన్స్ ఫెయిర్

షాద్‌నగర్, ప్రభాతవార్త, ఫిబ్రవరి 28 : పట్టణంలోని నారాయణ పాఠశాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా శుక్రవారం అకాడమిక్ సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సైంటిస్ట్ డాక్టర్ కీర్తి వల్లభనేని, ఎంఈవో మనోహర్‌లు పాల్గొన్నారు. సైన్స్ ఫెయిర్‌లో ప్రీ ప్రైమరీ, ప్రైమరీ, హైస్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. తెలుగు (తెలుగు వైభవం), హిందీ (శిక్షా సాగర్), ఇంగ్లీష్ (ఇంగ్లీష్ కాస్టల్), మ్యాథ్స్ (రాకెట్ రామానుజన్), ఫిజిక్స్ (న్యూటన్ ప్లే గ్రౌండ్), కెమిస్ట్రీ (కెమిస్ట్రీ కాస్మోస్), బయాలజీ (బయో బ్లేజ్), సోషల్ (కమ్యూనిటీ కాన్వాస్) అనే పేర్లతో విద్యార్థులు తాము ఎంచుకున్న సబ్జెక్టులకు సంబంధించి ప్రాజెక్టుల నమూనాలను తయారు చేసి తమ ప్రతిభను చాటుకున్నారు. విద్యార్థులు తయారు చేసిన నమూనాలను ప్రేక్షకులకు చక్కగా వివరించారు. వరి పండించే విధానం, రామ మందిరము, పండగలు, గుండె నమూనా, ఊపిరితిత్తుల నమూనా, బ్యాంకింగ్ సిస్టం, చంద్రయాన్ 3, పైథాగరస్ తీరం, ఎలక్ట్రిక్ కండక్టివిటీ తదితర అంశాలపై విద్యార్థులు తయారు చేసిన నమూనాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సైంటిస్ట్ డాక్టర్ కీర్తి వల్లభనేని, ఫరూఖ్‌నగర్ ఎంఈవో మనోహర్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులలోని ప్రతిభను గురించి వారిని ప్రోత్సహిస్తే నేటి బాలలే రేపటి భావి భారత పౌరులుగా దేశ అభ్యున్నతికి తోడ్పడేట్లుగా అభివృద్ధి చెందుతారని అన్నారు. ఈ కార్యక్రమంలోఏజీఎం వెంకట్‌రెడ్డి, అనిల్ కుమార్, స్వాతి,లక్ష్మీ, సంగీత, మాధవి, నితిన్ కుమార్ రెడ్డి, రీనా గుప్తా, మాధురి, ఏవో శ్రీధర్,ఏడీనేత్ర, వైస్‌ప్రిన్సిపల్ సంధ్యారాణి,అనసూయ, పాల్గొన్నారు.

సిబ్బంది విజ్ఞాన శాస్త్రమే అభివృద్ధికి మూలం

చౌడాపూర్ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: మండల పరిధిలోగల మందిపాల్ గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో కలిసి సైన్స్‌ఫేను నిర్వ హించారు..విద్యార్థులు వినూత్న ఆవిష్కరణలతో విజ్ఞాన శాస్త్రంపై అవ గాహన కల్పించారు.మండల విద్యాధికారి రామచందర్ పాల్గొని, ప్రదర్శనలను తిలకించి, విద్యార్థులను అభినందించారు..అమ్మ పాఠశాల చైర్మన్ యాదమ్మ,శివలీల,ఉపాధ్యాయులు మురళీధర్,యాదయ్య, శ్రీనివాస్ ,జహీర్,రాందాస్,విజయ,శ్రవణ్‌అనిల్,విద్యార్థులు పాల్గొన్నారు.

సైన్స్ పట్ల అవగాహన పెంచుకోవాలి

షాబాద్,ఫిబ్రవరి28, ప్రభాతవార్త: విద్యార్థులు సైన్స్ పట్ల అవగాహన పెంచుకోవాలని ప్రధానోపాధ్యాయురాలు అనురాధ అన్నారు. మన్మరి ప్రాథమిక పాఠశాలలోజాతీయ సైన్స్ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు.సామాన్యశాస్త్ర ప్రగతి కోసం సర్ సివి రామన్ ఎంతగానో కృషి చేశారన్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి విద్యార్థి శాస్త్ర సాంకేతిక రంగాల్లో పురోగతి సాధించేందుకు అవసరమైన ప్రణాళికలు తయారు చేసుకొని లక్ష్యసాధన కోసం కృషి చేయాలన్నారు. విద్యార్థు లకు శాస్త్రసాంకేతికత పట్ల అవగాహన కలిగించుటకు మానవ శరీరంలో ఊపిరితిత్తులు పనిచేసే విధానం,పవన విద్యుత్ వర్కింగ్ మోడల్ ,ఆక్సిజన్ సహాయంతో కొవ్వొత్తులు వెలిగేవిధానం,గాలి పీడనాన్నికలిగి ఉంటుందనే విశయాన్ని ప్రయోగాలతో చూయించి, వర్షపాతాన్ని సెంటీమీటర్లలో కొలిచే విధానం,మ్యాజిక్ చేసి చేతి వేళ్లను విరిచి అతికించే విధానం తదితర విజ్ఞాన కార్యక్రమాలను

నీటి వృధాను సమూలంగా అరికట్టాలి

ప్రతి నీటిచుక్కను లెక్క కట్టాలి
సెవ్ వాటర్, సెవ్ లైఫ్స్ వాటర్ ఎయిడ్ ఇండియా సంస్థ నీటి సమస్యను పరిష్కరిస్తున్న వాటర్‌హెడ్ అధికారులు

మొయినాబాద్, ఫిబ్రవరి 28,ప్రభాతవార్త : నీటి వృదానుఎక్కడికక్కడ అరికట్టాలని, ప్రతి నీటి చుక్కను లెక్కకట్టాలాని, సెవ్‌వాటర్, సెవ్ లైఫ్స్ అంటు గ్రామాల్లో ప్రజలకు నీటి అవస్రతను, నీటి పోదుపు పై అవగాహన కలిగిస్తున్న వాటర్ అయిడ్ ఇండియా సంస్థ, మొయినాబాద్ మండలలోని రెడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం వాటర్ ఎయిడ్ ఇండియా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రెడ్డిపల్లి గ్రామా పాఠశాల విద్యార్థులతోగ్రామంలో ర్యాలీ నిర్వహించి, గ్రామంలోనీటివాడకంపై గ్రామస్థులకు ప్రత్యేకంగా అవగాహన సదస్సును ఏర్పాటుచేసి వారికి వాటర్‌యొక్క ప్రాముఖ్యత గూర్చి వివరించడం జరిగిందని, వాటర్ అయిడ్ ఇండియా సంస్థ మొయినాబాద్ మండల ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్న వాహేద్ తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీరు, గ్రామాల్లో బోర్లు, వేసుకోని ఇండ్లు నిర్మించుకున్న వారైనా, ఎవరైనా నీటిని వృదాకాకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరు విధిగా పాటించాలని కొరారు, ఒక్క నీటి బోట్టును కాపడడమంటే ఎంతో నీటిని సృష్టించినట్లేనని, చేతులు, కడిగెటప్పుడు, బట్టలు ఉతికేటప్పుడు, పంపు సెట్లవద్ద, నీరు పడుతున్నప్పుడు, బోరు మోటర్‌ను స్టార్ట్ చేసి మన పనులు అయేంత వరకు నీటిని వృదాగా వదిలేస్తుంటారు, దయచేసి అలాంటివి చేయకూడదని కోరారు, భారత దేశంలో చుట్టు నీరు వున్నా, నేటికి గ్రామాల్లో కూడ వాటర్ ట్యాంకర్‌ల అవస్రత వచ్చిందంటే ఇంకా కోన్ని రోజులు అయితే భూగర్భజలాలు అడింగింటి కనీసం తాగడానికి నీరు దోరకని దుస్థితి వస్తుందని, నేటికి దేశంలో ఎన్నో గ్రామాలు త్రాగు నీరు లేక కీలోమీటర్లు నడిచి ఒక్క బిందడు నీరు కోసం ఎన్నో కిలోమీటర్లుప్రాయాణించాల్సిన పరిస్థితి ఉందని, అలాంటి పరిస్థితులు మనకు తల్లేత్తకముందే జాగ్రత వహించాలని కోరారు, నీరు లేక భూమిపై ఎన్నో జీవరాసులు మరణిస్తున్నాయని, ఎంతో మందిమనుషులునీరు దోరకక మరణిస్తున్నారని, మన వద్ద నీరు వుందని వృదా చేయకూడదని కోరారు, నీటి వృదాను అరికట్టి,సెవ్ వాటర్, సెవ్ లైఫ్స్ అనే నినాదం విద్యార్థులు వారి ఇంట్లో తల్లి,దండ్రులకు తెలియజేయాలని అన్నారు, మొయినాబాద్ మండలంలోని ఏ గ్రామాల్లో నైనా నీటి సమస్య ఉంటే వాటి పరిష్కరించడానికి మా వంతు బాధ్యతగా పైప్ లైన్లను వేయించడం, బోరు భావి వుండి, అందులో నీరు వుంటే వాటిలో వాటార్ అయిడ్ ఇండియా సంస్థ తరుపున ఉచ్చితంగా బోరుమోటర్లు దించి అక్కడి ప్రజలకు నీరు అందేలా చర్యలు తీసుకుంటునే, వారికి నీటి వాడకం పై అవగాహన కల్పిస్తున్నామని, ప్రతి ఒక్కరు నీటిని కాపాడే బాధ్యత తీసుకోవాలని కోరారు, రానున్న వేసివి కాలంలో నీటి కోసం ఇబ్బందులు పడకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందన్నారు, ఈ కార్యక్రమంలో రెడ్డిపల్లి గ్రామ కార్యాదర్శి రంజిత్, పాఠశాల ప్రధానో పద్యాయులు పూర్ణ చక్రధరరావు, వాటర్ ఎయిడ్ ఇండియా, ప్రతినిధి వాహెద్, పాఠశాల సిబ్బంది, అబ్దూల్ మూజీబ్, కె. నారాయణ, సుధాకర్, పాల్గొన్నారు,

సంకల్ప బలంతో లక్ష్యాలను సాధించవచ్చు

విద్యార్థులకు పరీక్ష వస్తు పరికరాలను అందజేసిన సదర్ శ్రీను తదితరులు

నందిగామ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: విద్యార్థులు మంచి క్రమశిక్షణ కలిగి ఉండి దృఢ సంకల్పం, పట్టుదలతో చదివితే విజయాలు మన సొంతమవుతాయని నందిగామ సదర్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కేశమోని శ్రీనివాస్ సూచించారు . శుక్రవారం నందిగామ మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ కిట్ వస్తు పరికరాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు చెడు వ్యసనాలకు, స్మార్ట్ ఫోన్ లకు అలవాటై తమ బంగారు భవిష్యత్తును చేచేతుల నాశనం చేసుకోవద్దు అన్నారు. పదవ తరగతి పరీక్షలో టెన్ బై టెన్ జిపిఎస్ సాధించి ప్రథమ స్థాయిలో వచ్చిన విద్యార్థులకు రూ.15వేలు, ద్వితీయ స్థాయిలో వచ్చిన వారికి రూ.10 వేలు, తృతీయ స్థాయిలో వచ్చిన వారికి రూ.5 వేలు చొప్పున బహుమతులు అందజేస్తామన్నారు. విద్యార్థి దశ నుండే ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుధాకర్, మారుతి, దినేష్, ఎరుకల నరేష్ ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

ఘనంగా టైలర్స్ డే

ఆమనగల్లు, ఫిబ్రవరి28,ప్రభాతవార్త: